ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

ఉదయం **

Regd A-365

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందా రేట్లు

	వెంటనే డ్వారా రు.	పోస్టు డ్వారా రు.	విమానం డ్వారా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111286

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

డిస్ప్లేయర్ 99 అంగుళాల వరకు కాలం అంగుళానికి	రు.	4.00
కంటాక్ట్: 100 అంగుళాలు 12 నెలలకు	"	3.00
కంపెనీ, సెంటర్లు, కోర్టు నోటీసులు	"	6.00
కంపెనీ అర్థికవ్యాపారాలు	"	4.00

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
ఆంధ్రభూమి
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 : సంచిక 20 ★ సికింద్రాబాద్ 21-10-1965 గురువారం ★ 4 పేజీలు: 7 పైసలు

ఇండియా వ్యతిరేక ఉద్యమం వల్ల ప్రమాదకర పరిణామాలు

భారత సైనికులు కందకాలు త్రవ్వినట్టు చైనా ఆరోపణ

టోక్యో అక్టోబర్ 20 (ఎ.పి.)

చైనా వాకుచెందిన ఒక కీలక హిమాలయ కనుమ ప్రాంతంలో భారత సైన్యాలు కందకాలు త్రవ్వుకొనిఉన్నారని చెంటనే ఆ ప్రాంతం వదలి వెళ్లకపోతే భారత దేశానికి గుణపాఠం నేర్పుతామని చైనా బెదరించింది.

చైనా రక్షణమంత్రిత్వశాఖ ఉన్నతాధికారి ఈ హెచ్చరిక చేసారని నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది. ముగురు భారత సైనికులను బలవంతంగా చైనీయులు పట్టుకొని తిరుగెళ్లిన తర్వాతనే ఈ ప్రకటన వచ్చింది.

భారత దేశం కవ్వింపు చర్యలు మానకపోతే చైనా తీవ్ర ప్రతికార చర్యలు తీసుకొంటుందని చైనా అధికారి అన్నారు. తమ భూభాగంలోకి సైనికులను పంపినా, కాల్పులు జరిపినా సహించేదిలేదని చైనా ప్రకటించింది.

చైనా బలవంతంగా పట్టుకొన్న భారత సైనికులు తమ ప్రభుత్వ ఆదేశంమీదనే చైనా భూభాగంలో ప్రవేశించామని చెప్పారని, చైనా ప్రభుత్వం ప్రకటించింది.

కార్పొరల్ సంతోక్‌సింగ్, సైనికులు దత్తారాం, సెప్టెంబర్ 26 తేదీన టిబెట్-సిక్కిం సరిహద్దుల వద్ద టిబెట్‌లో ప్రవేశించారని చైనా ఆరోపించింది.

ప్రధానితో సేన్ సమాలోచనలు

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

వేడి మనా వెడుతున్న కేంద్ర కార్యనిర్వాహక మంత్రి శ్రీ ఎ. కే. సేన్ చేటిఉదయం ప్రధానిని కలుసుకున్నారు.

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు సేన్‌ను కలుసుకున్నారు.

పాకిస్తాన్‌కు ప్రధాని శాస్త్రి హెచ్చరిక

మతకల్లోలాలను రెచ్చగొట్టే ఈ చర్యను సమితి కార్యదర్శి, అగ్రరాజ్యాలు వారించాలని అభ్యర్థన

అలహాబాద్, అక్టోబర్ 20 (పిటిఐ)

'ఇండియాను అణచివేసే దినం' వంటి ఉద్యమాల పరిణామాలను గమనించాలని, అటువంటి ప్రమాద కరమయిన కార్యకలాపాలవల్ల విపత్కర పరిస్థితి ఏర్పడగలదని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి పాకిస్తాన్‌కు నేడుహెచ్చరిక చేశారు

నేటి రాత్రి ఇక్కడ జరిగిన ప్రభుత్వం వారిని కొని ఇవ్వాలని అలహాబాద్ డమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజలు నిర్ణయించినట్టు కూడా ప్రకటించారు.

శాస్త్రి పాకిస్తాన్ పంపెట్టిన ఈ చర్యను అగ్రరాజ్యాలు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గమనించాలని కోరారు. ప్రమాద భరితమైన ఇటువంటి "రాజకీయ సదర్శనాలు" జరపకుండా వారు పాకిస్తాన్‌ను వారించాలని ఆయన కోరారు తూర్పు పాకిస్తాన్‌లో మతకల్లోలాలమరెత్తగొట్టాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో ఏ భాగాన్ని కూడా ఇండియావదులుకోదని ఆయన మరోసారి ప్రకటించారు.

ఇండియా కాదిశాముక దేశమే అయినప్పటికీ అదిసహనశీలతాని తులాక్రమణదారును ఎదుర్కొనే శక్తిలేకపోవడంకాని కాదని ఆయన స్పష్టం చేశారు.

అలహాబాద్ ప్రజల తరఫున ఈసభలో ప్రధానికి ఐదు లక్షల రూపాయల జాతీయ రక్షణనిధిసమర్పించారు మరో 14 లక్షల వ్యయంతో ఒక బాట విమానాన్ని కూడా ఇవ్వనున్నారు.

రాష్ట్రీ వార్షిక ప్రణాళికకు 19.85 కోట్లు

పనంబర్లూ ప్లానింగ్ కమిషన్ చర్చలు

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

ఈ నాటి దేశవనరులను దృష్టిలో పెటుకొని రాష్ట్రాలు ప్రణాళికలను రూపొందించుకోవాలని ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కాసింది. వచ్చే పంచవర్ష ప్రణాళిక ముఖ్యంగా రక్షణ ప్రభావమై ఉంటుందని ప్లానింగ్ కమిషన్ హెచ్చరించింది.

ప్లానింగ్ కమిషన్ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖతో ఆలోచించి వ్యవసాయ పథకాల కోసం వివిధ రాష్ట్రాలకు దిగుమతి కేటాయింపులు ప్రతిపాదించింది.

ఆంధ్రప్రదేశ్ 19.85 కోట్లు అస్సాం 5.85 కోట్లు బీహార్ 19.78 కోటు గుజరాత్ 14.85 కోట్లు జమ్మూ కాశ్మీర్ 8.03 కోట్లు. కేరళ 10.70 కోట్లు మధ్యప్రదేశ్ 24.05 పంజాబ్ 14.20, కోట్లు రాజస్థాన్ 10.77 కోటు ఉత్తరప్రదేశ్ 47.60 కోటు పశ్చిమ బెంగాల్ 14.10 కోట్లు మదరాస్ 15.60 కోట్లు మహారాష్ట్ర 35.16 కోట్లు మైసూర్ 19.65 ఒరిస్సా 12.85 కోట్లు.

కాలేజి విద్యార్థులపై పోలీసుకాల్పులలో ఒకరి మరణం

జైపూర్, అక్టోబర్ 20 (పిటిఐ)

జైపూర్ జిలాలోని కోటా పుతి పట్టణంలో కాలేజి విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరుపగా ఒక విద్యార్థి మరణించినట్టు నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చింది. కాల్పులు ఎందుకు జరుపవలసివచ్చిందో దర్యాప్తు జరపాలని జిల్లా మెజిస్ట్రేటు ఉత్తర్వు జారీచేసారు దీనిపావళివరకు కాలేజి మూసివేయవలసిందిగా కలెక్టరు ఉత్తరువుచేసారు.

సుప్రీంకోర్టు జడ్జిగా పి. సత్యనారాయణరాజు ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (యుఎన్ ఐ)

న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణరాజు నేడు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు

సుప్రీంకోర్టు బెంచి సమక్షంలో ప్రమాణ స్వీకరణోత్సవం జరిగినది.

అనంతరం పదవీ విరమణ చేస్తున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి రఘువీర దయాళ్‌కు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు ఇచ్చినది.

ప్రధానన్యాయమూర్తిగా రాయ్ మనోహర్ పెర్షాద్ ప్రమాణ స్వీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబర్ 20

న్యాయమూర్తి రాయ్ మనోహర్ పెర్షాద్ నేడు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసారు.

రాయ్ మనోహర్ పెర్షాద్ 20 సంవత్సరాలనుండి హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు.

అజ్ కౌన్ హమ్సె పర్దా హై!

పాట్నా అక్టోబర్ 20 యు.ఎన్ ఐ

ఇచ్చోగిల్ కాలువకు అవతలి వైపున పాకిస్తాన్ చెక్కలలో నిర్మించుకున్న లడ్డు గోడ ఉపయోగం మాట ఎలాఉన్నా మన జవాన్లకు బోలెడంత వినోదం కలిగిస్తున్నది.

చెక్కలతడికలతో పర్దాగా భావించి పాక్ సైనికులు వీడి పించడానికి మన సైనికులు ఇటివలఅమృతసర్ నుండి ఒక గ్రామ్ ఫోన్ తెప్పించి రికార్డులు పెట్టారు

మన సైనికులుపెట్టిన రికార్డు "అజ్ కౌన్ హమ్ సెపర్దా హై" (నేడు మనముందు మనుగెడకు) అన్న పాటసిద్ధకళాకారిణి పాట పాట మొదలు కాగానేఉడుకు మోతుతనం కొద్దీ పాకిస్తాన్ సైనికులు ధామ్, ధామ్, అని తుపాకులు కాలాయి. తమాషా పనిటంటే తూటాలన్నీ కొన్నగజాల అటుఇటుగా పడినవిగాని గ్రామ్ ఫోన్ లౌడ్‌స్పీకరుకు తగలలేదు.

ఇటివలే అగ్రశ్రేణి ప్రాంతాలను సందర్శించి వచ్చిన బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ పర్యటనాధ్యక్షుడు శ్రీ దయాళ్‌సింగ్ పైవంతు ఉనను ఇక్కడ వివరించారు.

స్వాతంత్ర్య సమస్యపై రొడీషియా మంత్రివర్గ నిర్ణయం

సాలిస్బరీ అక్టోబర్ 20

ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించే విషయంపై రొడీషియా మంత్రివర్గం మాత్రప్రాయంగా ఒక నిర్ణయాన్ని గైకొన్నారని ప్రధాని ఇయాన్ స్మిత్ నేడు తెలిపారు ఆ నిర్ణయమేమిటో ప్రకటించలేదు

ఇది ఇలా ఉండగా చివరిక్షణంలో బ్రిటన్ ప్రధాని హారోల్డ్ విల్సన్ చివరిక్షణంలో సమాధానం పంపారు. ఆ సమాధానంలో బ్రిటన్ రొడీషియాకు గౌరవంగల స్వాతంత్ర్య ప్రభావంగుర్తించదన్న అభిప్రాయం ప్రకటించారు. విల్సన్ సమాధానంలాగానే మంత్రివర్గం నిర్ణయాన్ని ప్రకటిస్తారట.

కేరళలో రాష్ట్రపతి పరిపాలన కొనసాగింపు

న్యూఢిల్లీ అక్టోబరు 20 యు.ఎన్ ఐ

కేరళ రాష్ట్రంలో రాజకీయస్థిరత లోపించినందున రాష్ట్రపతి పరిపాలన కొనసాగించాలని మంత్రివర్గ ఉపసంఘం నేడు నిర్ణయించినది. ఇందుకు సంబంధించిన ఒక తీర్మానం పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ప్రవేశపెడతారు.

దేశస్వాతంత్ర్య ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణకు జాతి దీక్ష స్వీకారం

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

ఎంత కష్టమైనా, ఎంతకాలం పాటు పోరాడవలసివచ్చినా త్యాగాలు చేయవలసివచ్చినా దేశ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రత పరిరక్షించడానికి జాతి నేడు దీక్షా స్వీకారం చేసినది.

దేశ వ్యాప్తంగా జరిగిన సభలలో లక్షలాది ప్రజలు దేశపటిష్ఠతను సమైక్యతను కాపాడగలమని ప్రతిజ్ఞ బూనారు

దేశ రాజధాని నగరంలో జరిగిన ఉత్సవాలలో కేంద్రహోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా పాలుపంచుకొని ప్రజలచేత దీక్షా స్వీకారం చేయించారు రామలీలా మైదానంలో జరిగిన ఈ సభలో పురుషులు స్త్రీలు బడిపిల్లలు వేలాది సంఖ్యలో తెల్లబారడంతోపాటు ప్రోగైనారు.

దేశరక్షణ ఐకమత్య, సమైక్యతలను కాపాడటంతో పాటే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచడంకూడా అవసరమని శ్రీ నందా అన్నారు

"మనం యంత్రాలను, ఆయుధాలను, ఇతర వస్తువులను దిగుమతి చేసుకోవాలని బదులు ఎగుమతి చేసే రోజు ఎంతోదూరంలో లేదు"ని శ్రీ నందా అన్నారు.

రాష్ట్రపతి సందేశం

చండీగడ్‌లో పత్రికా విలేకరులకు వెళ్లడంగా సందేశమిస్తూ రాష్ట్రపతి "మనలో జాతీయ సమైక్యత నేడు ప్రాదుర్భావం కెందినది. ఇది గాఢంగా క్రమబద్ధంగా సమగ్రంగా రూపొందగలదని ఆశిద్దాం" అని అన్నారు

మంత్రులు శ్రీ రాజ్‌బహదూర్ మెహర్ చంద్ ఖన్నా తమ కార్యాలయ సిబ్బంది సమావేశంలో ప్రసంగించారు

సాయంకాలం గాంధీమైదానంలో జరిగిన సభలో రక్షణ మంత్రి చవాన్ ప్రసంగిస్తూ ఈ సమైక్యతారేనం కాడు ప్రజలు "ఆకలితో మరణించినా సరే విచ్చమెత్తుకొని భోజనం మాత్రం చేయము" అని ప్రతిజ్ఞ బూనాలన్నారు

రక్షణావసరాలతోపాటు ఆహార ధాన్యాల విషయంలోకూడా స్వయం సమృద్ధిని సాధించాలని ఆయన అన్నారు. ప్రతివారికి ఇతరులను విచ్చమడిగే జాతికి గౌరవమేలా ఉంటుందని ఆయన అన్నారు.

అహమదాబాద్‌లో పర్దార్ పార్క్‌లో ముఖ్యమంత్రి హితేంద్ర దేశాయ్ ప్రజలచేత ప్రమాణం చేయించారు

త్రివేంద్రంలో చంద్రశేఖరన్ నాయర్ స్టేడియంలో మేయర్ దీక్షా స్వీకార కార్యక్రమానికి అధ్యక్షం వహించారు

హైదరాబాద్‌లోవివిధ ప్రభుత్వశాఖాలయాలు విద్యా సంస్థలు ఫ్యాక్టరీలలో నేడు జాతీయ సమైక్యతా దినోత్సవం జరిగినది

సికింద్రాబాద్ సభలో 30 వేలమంది దీక్షాస్వీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్ అక్టోబర్ 20

జాతీయ సమైక్యతా సాధనకు దేశ స్వాతంత్ర్యం ప్రాదేశిక సమగ్రత రక్షణకు దృఢ నిశ్చయంతో కృషి చేయడానికి దాదాపు 30 వేలమంది ప్రజలు నేడు ఇక్కడ ఒక బహిరంగసభలో దీక్షా స్వీకారం చేశారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంలో నేడు ఇక్కడ జరిగిన ఊరేగింపులో విద్యార్థులు, ఎన్. సి. సి. కేడెట్లు కార్మికులు ఇతరవర్గాలకు చెందిన పౌరులు పాల్గొన్నారు.

ఈ ఊరేగింపు పరేడ్ మైదానం వద్ద అయిలేరి మహబూబ్ కాలేజి మైదానంవద్ద ముగిసినది.

ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించారు

అయూబ్ ఖాన్ బొమ్మకు పాదెళ్లకొందరు "శవ బహుకులు"ఈ పాదెళ్లు తమ భుజాలపై మోసుకొని ఊరేగింపు వెంట నడిచారు. ఆ తరువాత కాష్ఠం ఏర్పాటుచేసి అయూబ్ ఖాన్ బొమ్మకు అగ్ని సంస్కారం చేశారు.

బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రతిజ్ఞా పత్రాన్ని చదివి వినిపించిన తరువాత సభికులు ప్రతిజ్ఞా స్వీకారం చేశారు.

రక్షణ నిధికి విరాళంగా మహబూబ్ కాలేజి విద్యార్థి సంఘం 11 వేల రూపాయలు ముఖ్యమంత్రికి సమర్పించినది.

సమితి కార్యదర్శితో స్వరణ్ సింగ్ చర్చలు

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 20 (పిటిఐ)

భారత పాకిస్తాన్ దేశాల మధ్య ఇటీవల ఘర్షణలు జరిగిన ప్రాంతాలలో యుద్ధ విరమణ ఏర్పాట్లను సుస్థిరం చేయడం తర్వాత సైన్యాల ఉపసంహరణ జరగడం గురించి విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ నిన్న రాత్రి సమితి కార్యదర్శి ఊ థాంట్ తో చర్చలు జరిపారు

స్వరణ్ సింగ్ ఊంథాంట్‌తో 45 నిమిషాలు చేసు మాట్లాడారు. సమితిలోని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి మరో ప్రతినిధి శ్రీ బి. పి. మిశ్రా నిన్నటి చర్చలలో పాల్గొన్నారు.

సంఘర్షణలు పూర్తిగా సెలవిపోతేనే సేనల ఉపసంహరణ

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 20 (పి. టి. ఐ)

"పోరాట విరమణ ఇంకా సరిగా అమలు కానందున" ఒక పథకం ప్రకారం యుద్ధ రంగం నుండి భారత, పాకిస్తాన్ సేనలను ఉపసంహరించే దశ ఇంకా రాలేదని ఐక్యరాజ్యసమితికి ఇండియా తెలిపింది.

ఈ నెల 14వ తేదీన సమితి ప్రధాన కార్యదర్శి ఊ థాంట్ పంపిన లేఖకు ప్రధాన లేఖలో పాకిస్తాన్ పేర్కొన్నది ఈ లేఖలో వ్యక్తంచేసిన అభిప్రాయాలనే పోరాటవిరమణ విషయంలో పాకిస్తాన్ ఆచరణలో చూపుతున్నది.

"కాశ్మీర్‌లోకి పంపిన దుండగులను వెనుకకు రప్పించుకునే బాధ్యతను స్వీకరించే ఉద్దేశ్యం పాకిస్తాన్‌కు ఉన్నట్టు కనిపించడంలేదు. అంతేకాక మళ్ళీ కాశ్మీర్‌లోకి పంపడానికి అక్రమిత కాశ్మీర్‌లో పాకిస్తాన్ శిక్షణ ఇస్తున్నది.

ఈ నెల 18వ తేదీన రాజస్థాన్‌లోని చాంచా గ్రామంపై కాలుగు పాకిస్తానీ విమానాలు దాడి జరిపాయి. ఇదికాక పోరాటవిరమణను ఉల్లంఘించిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. వీటిని మీ దృష్టికి కొనిరావడం జరిగింది.

"పోరాట విరమణను నిర్లక్ష్యంచేసే వైఖరిని పాకిస్తాన్ ప్రదర్శించినంతకాలం భద్రతామండలి తీర్మానంలోని మొదటి పేరా ఏ విధంగా అమలుపరచడం సాధ్యమో తెలియడంలేదు

పోరాట విరమణను పేపరుతుగా మేము అంగీకరించాము అది పక్రమంగా అమలుజరగాలని మేము ఆశాంక్షిస్తున్నాము

"సమితి పరిశీలకుల అధ్యక్షత స్థానిక సైనికాధికారులు సమావేశపై పోరాటవిరమణపూర్తిగాఅమలు జరిగేట్టు చూడడానికి చర్చలు జరపాలి."

"గౌరవప్రదమైన రీతిలో సమస్యను రాజకీయంగా పరిష్కారం చేసుకుని దానితోపాటే సేనల ఉపసంహరణ జరగాలని సమితికి గత నెల 26వ తేదీన లేఖలో పాకిస్తాన్ పేర్కొన్నది

ఈ లేఖలో వ్యక్తంచేసిన అభిప్రాయాలనే పోరాటవిరమణ విషయంలో పాకిస్తాన్ ఆచరణలో చూపుతున్నది.

"కాశ్మీర్‌లోకి పంపిన దుండగులను వెనుకకు రప్పించుకునే బాధ్యతను స్వీకరించే ఉద్దేశ్యం పాకిస్తాన్‌కు ఉన్నట్టు కనిపించడంలేదు. అంతేకాక మళ్ళీ కాశ్మీర్‌లోకి పంపడానికి అక్రమిత కాశ్మీర్‌లో పాకిస్తాన్ శిక్షణ ఇస్తున్నది.

ఈ నెల 18వ తేదీన రాజస్థాన్‌లోని చాంచా గ్రామంపై కాలుగు పాకిస్తానీ విమానాలు దాడి జరిపాయి. ఇదికాక పోరాటవిరమణను ఉల్లంఘించిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. వీటిని మీ దృష్టికి కొనిరావడం జరిగింది.

"పోరాట విరమణను నిర్లక్ష్యంచేసే వైఖరిని పాకిస్తాన్ ప్రదర్శించినంతకాలం భద్రతామండలి తీర్మానంలోని మొదటి పేరా ఏ విధంగా అమలుపరచడం సాధ్యమో తెలియడంలేదు

పోరాట విరమణను పేపరుతుగా మేము అంగీకరించాము అది పక్రమంగా అమలుజరగాలని మేము ఆశాంక్షిస్తున్నాము

"సమితి పరిశీలకుల అధ్యక్షత స్థానిక సైనికాధికారులు సమావేశపై పోరాటవిరమణపూర్తిగాఅమలు జరిగేట్టు చూడడానికి చర్చలు జరపాలి."

మన్ని రంగాలలోను మన స్థావరాలపై పాకిస్తాన్ కాల్పులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 పిటిఐ

గత 48 గంటలలో పాకిస్తాని సైనికులు ఒక్క లాహోర్ రంగంలో 20 సార్లు పోరాటవిరమణను ఉల్లంఘించారు.

ఇచ్చోగిల్ కాలువ పడమటి ఒడ్డు పొడువునా బలాలు కేంద్రీకరించుకొనాలనే ఉద్దేశంతో బెదియన్‌కు ఉత్తర ప్రాంతంలో మరికి ఉత్తరాన అక్టోబరు 18న పాకిస్తాని సైనికులు మన ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించారు ఫజిల్కాకు సాయుధ దళాలలో ఇనుప కమ్మీలు ఉపయోగించి చౌకీలు నిర్మించాలని ప్రయత్నించారు. బుర్కీ వంతెనకు పడమట పాకిస్తాని ప్రాంతంలోకి అధికసంఖ్యలో పాక్ సైనిక బలాలను కేంద్రీకరిస్తూండడం ఇవతలి ప్రాంతం నుండి కనిపించింది.

బెదియన్ వంతెనకుమారుపై పువ 4 అడుగుల ఎత్తుతో ఇనుక బస్తాలతో గోడ తయారుచేసారు. భేమ్‌కారన్ నుండి 4 1/2 మైళ్ళుతూర్పుదిక్కున మనగస్తీ సైనికులపై కాల్పులుకూడా జరిపారు.

నియాల్కోట్ రంగంలో కూడా పాక్ సైనికులు ఇవే చర్యలు పాల్గొంటారు. మరికీగడ్ వద్దమన స్థావరాలపై కాల్పులు జరిపారు 6 సార్లు పోరాట విరమణను ఉల్లంఘించారు.

కార్గిల్‌కు ఉత్తరాన పాకిస్తానీలు కొత్త బంకరు కడుతుండగా మన సైనికులు చూసారు. కేరవ్‌లో మన స్థావరాలపై మిషన్‌గన్లతో తీవ్రంగా కాల్పులు జరిపారు. మన సైనికులు శతఘ్నులతో ఎదురుకాల్పులు జరిపారు ఫలితంగా శత్రుప్రాంతంలోని 8 బంకర్లు ధ్వంసమైనాయి.

టిత్వాల్ రంగంలో పాకిస్తానీ సైనికులు 81 ఎం. ఎం. శతఘ్నులతో మన చౌకీలపై కాల్పులు జరిపారు.

పూంచ్ కౌషేరా రంగాలలో పాకిస్తానీయులు అదనపు బలాలను కేంద్రీకరించుకొని పోరాటవిరమణను ఖాతరు చేయకుండా కందకాలు త్రవ్వడం బంకర్లు నిర్మించడం సాగించారు.

అఖ్నూర్ రంగంలో కూడా పాకిస్తానీయులు పోరాట విరమణకు స్వస్తిచెప్పి మనస్థావరాలపై కాల్పులు జరిపారు.

అన్నిసందర్భాలలోను ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఫిర్యాదులు చేయడం జరిగింది.

బ్రిటన్ నుండి కోటి స్టెర్లింగ్ పౌనుల రుణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 పిటిఐ

ఇండియాకు 18 కోట్ల 80 లక్షల రూపాయల రుణాన్ని (కోటి పౌనులు ఇవ్వడానికి వీలుకల్పించే ఒక ఒప్పందంపై నేడిక్కడ బ్రిటిష్ రాయబారి జాన్ ఫీమన్ సంతకాలు చేశారు.

ఈ రుణాన్ని 25 సంవత్సరాలలో తీర్చవలసి ఉంటుంది. వడ్డీ ఉండదు.

కృష్ణమాచారికి ప్రధాని పరామర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (పిటిఐ)

కడుపులో వ్యాధితో బాధపడుతున్న ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ఆరోగ్యం నేడు కొంచెం బాగైనది. నిన్న రాత్రి ప్రధాని శాస్త్రి ఇతర మంత్రులు ఆయనను పరామర్శించి వచ్చారు.

వ్యవసాయ పథకాల నిర్వహణపై ప్రధాని ప్రత్యక్ష పర్యవేక్షణ

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (యు.ఎన్ ఐ)

వ్యవసాయోత్పత్తులను హెచ్చించడానికి ఉద్దేశించిన పథకాల అమలు విషయంలో ప్రధాని నేరుగా మరికొన్ని బాధ్యతలను చేపట్టి మార్గదర్శనం ఉన్నాయి

ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ. ప్లానింగ్ కమిషన్‌లకు వ్రాసిన లేఖలలో ప్రధాని వ్యవసాయ పథకాల విషయంలో ఈ మూడు మంత్రిత్వశాఖల మధ్యసమన్వయం సాధించేవనిని శాయిచూడగలమని తెలిపారు. తమ పథకాలపై ఆ మంత్రిత్వ శాఖలను ప్లానింగ్ కమిషన్‌ను ప్రధాని అభిప్రాయం కోరారు.

కాశ్మీర్‌పై భద్రతామండలి అధ్యక్షుని చర్చలు

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 20

కాశ్మీర్ సమస్యపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించడానికి భద్రతామండలి అధ్యక్షుడు ఉరుగ్వే సెనెటర్ హెక్టర్ పాపేరియేస్ నిన్న ఇక్కడకు రావడం సూచన సారు ఆయన. అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్‌తోనూ రష్యా ప్రతినిధి లియోనిడ్ కొటకోవ్, తదితర భద్రతా మండలి సభ్యులతో సమాలోచనలు జరిపారు.

SOFA-CUM-BED
WITH OR WITHOUT BEAUTIFUL CHROMIUM HANDLES
ARROW
FIRST IN THE FIELD AND STILL LEADING
SOFA DURING DAY
BED FOR YOU NOW!
ASK FOR ILLUSTRATED CATALOGUE & PRICE LIST
SOFA CUM BED WITH CHAIRS TO MATCH (SET)
ARROW STEEL INDUSTRIES
H.O. & AIRCONDITIONED SHOW ROOM: 305, KALBADEVI ROAD, BOMBAY-2.
Phone. 38743 ● 23976 Gram. SOFACUMBED
BRANCH. 29, FRENCH ROAD, CHOWPATY BOMBAY-7.
AHMEDABAD BRANCH. RELIEF ROAD. Phone. 22701

మా డీలర్లు
బి. హెచ్. ఏజన్సీస్
సచివాలయం ఎదుట, హైదరాబాద్

పంచాంగం

గురువారం, అక్టోబర్ 21

స్వస్తిశ్రీ శాంతిమాన విశ్వావసు నామసంవత్సర ఆశ్వయుజ కృష్ణద్వాదశి రాత్రి గం॥ 12-45ని॥ వరకు. తదుపరి త్రయోదశి పుష్య రాత్రి గం॥ 9-21ని॥ వరకు తిరాత్రి ఉత్తర వర్జ్యం మార్నాల దయామృతయోగము గం॥ 9-41 ని॥ నుండి ఉదయం గం॥ 7-11ని॥ వరకు మరల రాత్రి (తెల్లవారు జామున) గం॥ 4-09ని॥ నుండి పా॥ 5-40ని॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా అశుభము. ఉదయము వ్యాపారసంబంధి విషయములకు, సాయంత్రము వ్యవహారంగ సంబంధి విషయములకు మాత్రమే అనుకూలము. ఉద్యోగప్రయత్నములకు, విలువైన వస్తువుల కొనుగోలు స్వీకరణకు మానుకొనుటయే మంచిది.

మధ్యాహ్న పాయం సమయములు ప్రయాణములకూ, వ్యాపార సంబంధి విషయములకు మాత్రమే అనుకూలము. వ్యవహారంగ పథకాలు (పీడారంగ సంబంధి విషయములు ఉద్యోగ ప్రయత్నములు స్వీకరణకు మానుకొనుటయే మంచిది.

వ్యాపార రంగం: నూనెలు, నూనె గింజలు మాత్రమే ధర హెచ్చును. ప్రతి మాటు ధర తగ్గును. వెండి:బంగారములు స్థిరము. షేర్లు యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం 21 అక్టోబర్65

ప్రధాని శాస్త్రి పిలుపు: ధనికవర్గాల కర్తవ్యం

సర్వసన్నాహం అవేది ప్రారంభమైనది కనీసం అందు కోసం ప్రధాని శాస్త్రి ప్రయత్నిస్తున్నారు. అవసరమైన చర్యలు తీసుకోవడంలో మెట్టుమెట్టుగా ముందుకు పోతున్నప్పటికీ, కాలహరణానికి తావివ్వకుండా జాగ్రత్త పడుతున్నారు. రక్షణదళాలు సాధించిన విజయాలవల్ల జాతిలో వచ్చిన నవచైతన్యాన్ని నిర్మాణాత్మక కృషిలోకి మళ్లించాలంటే. ముందు ప్రచారం, తదుపరి ప్రబోధం, చేసి, క్రియాశీలమైన కార్యక్రమాన్ని, పథకాన్ని అందించి అందులో ప్రజానీకాన్ని భాగస్వాములుగా చేయాలి.

అది సామాన్యమైన కార్యభారం కాదు దీర్ఘకాల క్లిష్ట పరిస్థితికి, త్యాగానికి, దేశాన్ని మానసికంగా తయారు చేయాలి దేశాన్ని రక్షించుకోవాలంటే అన్ని వర్గాలూ సహకరించక తప్పదు. ముఖ్యంగా ధనిక వర్గాలు తమ క్షేమం చూసుకోవాలనుకున్నా దేశం కోసం త్యాగం చేయవలసి ఉంటుంది.

ప్రధానిశాస్త్రి తాజాగా ఎత్తుకున్నది రక్షణ కార్యక్రమానికిసంబంధించిన ఆర్థిక సమస్య. మొన్న రాత్రి రేడియో ప్రసంగం ద్వారా వాలుగు పథకాలను ప్రకటించారు గోల్డ్ బాండ్ పథకం, రెండు రక్షణ రుణాలు, జాతీయ రక్షణనిధి చెల్లింపుల పథకం, అనులు పరుస్తున్నట్లు తెలియ చేశారు.

విత్తంవినా సాధించగల్గేది ఏమీ లేదు రక్షణ పాటవానికి విత్తం మరీ ముఖ్యం రక్షణ వ్యయభారం ఆర్థికంగా జాతిని కుంగదీస్తుంది. శతాబ్దాలుగా వెనుకబడి యిప్పుడిప్పుడే అభివృద్ధికి ప్రాతిపదికలు వేసుకుంటున్న మన జాతికి ఈ సమయంలో మిలిటరీ వ్యయంతలకు మించిన భారం

ఐనప్పటికీ మార్గాంతర మేమున్నది? దేశభద్రతకే ముప్పు వాటిల్లినప్పుడు ఎంతటి భారాన్నైనా దేశం భరించక తప్పదు కప్పుడు. అవసరమైన త్యాగాన్ని చేయకపోతే, అన్నింటికన్నా అమూల్యమైన జాతిభద్రతను త్యాగం చేయవలసి వస్తుంది పాపము శమించుగాక! అటువంటి దుస్థితిరాదు; రావేరదు. ఊహా మాత్రంగా వచ్చిందని అనుకుంటే, అప్పుడు మనవెండి బంగారాలు. మిదెలు మేడలు సంఘాని కుపయోగించనీ వైయక్తిక సిరిసంపదలు—ఎవరినీ రక్షించవు. త్యాగశక్తి లేని జాతి తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోలేదు ఈ సత్యాన్ని గుర్తించి ప్రవర్తించనొల్లని వాళ్లు చరిత్రపుటలు తిరగవేయడం అవసరం.

ఈ క్షణాన మనం ఎవరితోనూ యుద్ధం చేయడం లేదు నిజమే; కాని ఏ క్షణాన తిరిగి పోరాడవలసి వస్తుందో చెప్పలేము పోరాట విరమణకు ఏ క్షణంలోనైనా భంగం వాటిల్ల వచ్చునని ఇండో-పాక్ సరిహద్దు పొడవునా ఉద్రిక్తత అలాగే ఉందనీ ఉత్కాంట్ మహాశయుడే భద్రతామండలికి రిపోర్టు పంపించాడు. కాంక్ కోరుతున్నట్లు పైకి నటిస్తున్న అమెరికన్ పాలకులు పాకిస్తాన్‌కు దొంగచాటుగా ఆయుధాలు మిలిటరీ సామగ్రి చేరవేస్తున్నారు. బద్ధ శత్రువులైన చైనా అమెరికాలు రెండుగా కలసి పాకిస్తాన్‌ను ఉమ్మడి పేర్కొయసివళ ఎచిచిపేర్కొమించి పోషించడం ఒకొక విశిష్టత; అంతర్జాతీయ రాజకీయాల అనీతికి నిగ్గుమాలిన పరాకాష్ఠ.

అందువల్ల మనం రక్షణ పాటవాన్ని పెంచుకుని సర్వసన్నద్ధంగా ఉండక తప్పదు కేంద్ర ప్రభుత్వం యిప్పటికి కలుతెరిచి ఆంగ్లో-అమెరికన కపట స్నేహాన్ని అర్థం చేసుకుంది.

పాకిస్తాన్—పైనాలు మనల్ని ప్రశాంతంగా బ్రతకనివ్వవు.

ఇంతవరకూ శాంతిశాలపు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికోసమే కృషి చేస్తూ వచ్చాము. అందులోనూ లోటెడన్ని అవకతవకలు జరిగి ధనిక వర్గాలు మాత్రమే బాగుపడ్డాయి పాలకవర్గంలోని అవినీతి ధర్మబద్ధం అని రాజకీయ పైతంచారుల కొత్త ధనికవర్గ మొకటి తయారైంది

ఇలాంటి వాతావరణంలో ప్రధానిశాస్త్రి ప్రకటించిన నాలుగు పథకాలూ విజయవంతం కావాలంటే సహకరించవలసింది ఎవరు?

రెక్కల కష్టంపై జీవించేవారూ. వేతనాలపై జీవించే మధ్యతరగతి వారూ ప్రతి సమయంలోనూ సంపూర్ణ సహకారం యిస్తున్నారు. అధిక ధరలవల్లా. పన్నుల భారంవల్లా రోజురోజుకూ కుంగిపోతున్నా, పిలుపువచ్చినప్పుడల్లా శక్తికి మించిన త్యాగం సంతోషంగా చేస్తున్నారు పిలుపు వినబడే సరికి తక్షణం ముందుకు వస్తున్నది వాళ్లే; దేశంలో రాజకీయ సుస్థిరత నెలబడిందన్నా. ఐకమత్యం పెరిగిందన్నా. మతసామరస్యం కాపాడబడిందన్నా. సామాన్య. మధ్యతరగతులవాళ్ల దేశభక్తి కారణం, త్యాగం కారణం; స్వార్థంలేని ఉదారబుద్ధి కారణం, ఆ రెండు వర్గాలే దేశ సమైక్యతకు సుస్థిరతకు వెన్నెముకగా నిలిచాయి. ఆ కీర్తినంతా రాజకీయ పైతంచారులు, ధనిక వర్గాలూ. ఇతర ఉన్నతులూ తమదేనని దభలు పరుచుకోవచ్చు. నిజం ఏమిటో నిష్పాక్షిక పరిశీలకులకు తెలియనిది కాదు.

ఇంతవరకూ చలించని ధనికవర్గాలవారు ముఖ్యంగా బ్లాకులో ధరాన్ని బంగారాన్ని వదిలివరచుకున్న వాళ్లు యిప్పటికైనా. క్లిష్ట సమయంలో నైనా ముందుకు వచ్చి తమర్ని అంత ధనవంతుల్ని చేసిన దేశంపట్ల తమ కనీస బాధ్యతను నిర్వర్తిస్తారా?

ఇంతకూ—వాళు చెయ్యవలసిన త్యాగం కూడా ఏదీ లేదు. అక్రమంగాకూడబెట్టిన ధనాన్ని. బంగారాన్ని నిర్భయంగా స్వంతంచేసుకోగలిగే అవకాశాన్ని ప్రధానిశాస్త్రి యిస్తున్నారు "గోల్డుబాండు" పథకం కింద బంగారం ఇచ్చే వారిని ఆ బంగారం ఎక్కడి నుండి వచ్చిందని ప్రభుత్వం అడగదు. పైగా రహస్యంగా ఉంచుతుంది వడిగ్రాములకు రెండు రూపాయిల చొప్పున వడ్డీ యిస్తుంది. పదిహేను సంవత్సరాల తర్వాత బంగారాన్ని తిరిగి యిచ్చివేస్తుంది.

బంగారాన్ని దాచుకున్న వారికి యిదొక "బంగారు" అవకాశం. అక్రమ సేకరణ చట్టబద్ధం అవడమేకాక వడీ కూడా లభిస్తుంది!

అదే విధంగా బ్లాకు ధనం దాచిన వారికి, విదేశమారక ద్రవ్యం దాచినవారికి, విదేశాలలో డబ్బుదాచిన వారికి—అందరికీ ఒకొక అవకాశం. దేశానికి సహాయం చేసినట్లవుతుంది; అంతరాతి మరింత ధనవంతులు కావచ్చు దేశభక్తికి వడ్డీ తీసుకోవచ్చు

తులాలలెక్కలోస్వల్పంగా బంగారంఉన్న వాళ్లు లాగూ ముందుకు వస్తారు ఇప్పుడు ముందుకు వచ్చి ప్రభుత్వానికి తోడ్పడవలసింది కిలో లెక్కల్లో మణుగుల లెక్కలో ఉన్నవాళ్లు

ఈ సమయంలో కూడా ముందుకు రాకపోవడం దేశద్రోహమనిపించుకుంటుంది ధనికవర్గాలు ఒకటి స్ఫురణకు తెచ్చుకోవాలి: నిన్నటి పాకిస్తాన్ పోరాటంలో ఎనభై మంది ఆఫీసర్లు మరణించారు. ఎందువల? ఆ ఆఫీసర్లుతాము వెనుక భద్రంగా ఉండి జవానులను ముందుకు తొయ్యలేదు. మహావీరులు కాబట్టి తాము ముందు నడిచి తమ సేనలకుమార్గదర్శకులైనారు. శత్రువుల ఫిరంగులకు ముందుగా తాము బలియై, తమ సైనికులకు ధైర్య సాహసాలలో త్యాగంలో ఆదర్శప్రాయులైనారు. దేనికోరకు ప్రాణాలర్పించారు? దేశంకోసం!

ఆర్థిక రంగంలో సంపన్న వర్గాలు అదేవిధంగా తాము ముందు త్యాగంచేసి సామాన్యులకు మార్గదర్శకులు కావచ్చా? సైనిక మహావీరుల త్యాగానికికృతజ్ఞత చూపడం సంపన్న వర్గాల నైతిక బాధ్యత కాదా?

అణ్వస్త్రాలులేనిఆఫ్రికా ఆసియా దేశాలకురక్షణ

జపాన్ ప్రధాని సాటో సూచన

టోక్యో అక్టోబర్ 20 (పి.టి.ఐ)

అణ్వస్త్రసంపద కలిగిన అమెరికా బ్రిటన్. రష్యా. చైనా దేశాలు. అట్టి అస్త్రాలులేని ఆఫ్రికా ఆసియా దేశాలకు రక్షణ గురించి తీవ్రంగా ఆలోచించాలని జపాన్ ప్రధాని సాటో నేడు సూచించారు.

బ్రిటన్ విదేశాంగమంత్రి మైఖేల్ స్టీవర్ట్ నేడు జపాన్ ప్రధాని సాటోను కలుసుకున్నారు ఈ సందర్భంలో జపాన్ ప్రధాని పై సూచన చేసారు

నియాన్మ్ తదితర సమస్యలను గురించి కూడా చర్చలు జరిగాయి.

భారతీయ అర్థశాస్త్రాల్లో పాలకుల లక్షణాలు

దేశమూ, కాలమూ ప్రజలూ వారి వారి పరిస్థితులూ, స్థితి గతులూ అన్నిటిని దృష్టిలో పెట్టుకొనే అవాది నుండి కూడ భారత దేశమున దేశ పరిపాలనా విధానములనూ లక్షణములనూ సూత్రీకరించి అర్థ శాస్త్రాలు అవతరించినవి అందుకే కామందకుని నీతిశాస్త్రంలో "ప్రజాసుఖాయపోషణం విజ్ఞాయచ మహత్కార్యా, సంధి ప్రసాధి విష్ణుగుప్తేన సంగ్రహాణాం అర్థ సిద్ధిమే" అని చెప్పబడినది.

"పరిపాలన" అనే మాటకు మూల లక్షణము యేమనగా, ప్రజా రక్షణయూ పాలనయూ దుష్ట శిక్షణలునూ అని పరిపాలన విధానము అనేవరకు పాతమాజ్యవాదము (రాచరికము) కాని, ప్రజాస్వామ్యము ప్రజా ప్రతినిధుల పాలన కాని మన ఇంకేదైనా కాని గాక! ప్రజల మీద అధికారులూ, అధికులూ అనబడే ఒక వర్గమో వ్యక్తియో ఉండి యే తీరవలసిందే అన్న మాట రాచరికాలకాలంలో ప్రజలు బాగున్నా లేదనా రాజుల దయాధర్మ శిక్షల మీద ఆధారపడి ఉండెడిది. రాజు శక్తి వృత్తజ్ఞత విధేయత అవసరమే కనుక ముసుగులో ఎందరో వధు, బూదండవాస్త్రాలూ వండ్యులైనారు. ఇందుకు చరిత్రలో మనకు కావలసినన్ని దృష్టాంతములు దొరుకుతున్నవి ఆ రాజులకు వంశానుగతమైన పారవశ్యాధికార ముండెడిది అయినా పరిపాలనలూ ఆ రాజుల ప్రవర్తనలూ కుళ్లుతిమించి రాగానవడి ప్రజలకు ప్రాణాంతకములుగా పరిణమించినవుడు పథకములు గావించబడిన పరిపాలనలు కూడా పురాణ ఇతిహాస చరిత్రల్లో పుస్తకాలలో కనబడుచున్నవి ప్రజాస్వామ్యపాలనలో ప్రజలు కొన్ని యేండ్ల కొకసారి దేశపాలనా బాధ్యతనైనా తమ ప్రతినిధులకు యెమ్ కొంపట అప్పచెప్పుచున్నారు. కాబట్టి కనుక స్వయం నిర్ణయత్వము కలిగెడిది అయినప్పటికీ పాలకులకు లోపాలు లోటుపాటు అనేకములు ఉన్నట్లు మన పురాతన అర్థశాస్త్రములవలన తెలియుచున్నది. మన దేశములో పాలనా నిర్వహణ భారబాధ్యతలకు కనీవ యోగ్యత, యేకైక యోగ్యత "ప్రయోగముడుగుట మీదముగుట మొలుచుట" అనుతత్వమే అని నిర్ణయించబడినది దీని తోడుగా పార్టీ లక్ష్యాలు పరిణతమైనది. ప్రతిపక్షాలకూ కార్యక్రమం మదర్శం పెట్టేవరకు కనీ తిమ్మనే అన్నిటా పరిపాలనా బాధ్యతలు చేపట్టినవారు ఆ పార్టీ కూడా వారికి పాలకులకూ వారసత్వంచేసే అనంద వైభవ విలాస, విపోద, కీడలలోనూ చూపించే అధికార దర్పాలలోనూ యే మాత్రమూ తేడా కానరావడం లేదు.

ఈవాడు జాతీయత, భారత ప్రభుత్వము పట రేళలోని కొన్ని మత శకులూ వ్యక్తులూ అపూర్వమైన భక్తి [illegible]ములను ప్రదర్శిస్తున్నారు. వీరి ఈ వైఖరి భారతములోని భీష్ముపేరునిపట్ట ధృతరాష్ట్రుని ఆలింగనమువంటి విజాయతి గుర్తు. ఈ యథార్థము దేశం లోని ప్రతిమూలనా మెల్లగా బయట పడుచున్నది

మహాభారతములో [illegible] యుడు పాండవులవద్ద కౌరవులపక్షాన రాయబారము వెళ తిరిగిరాయుట తర్వాత అక్కడ ఏమి జరిగింది వివరక్ష [illegible] పూర్వము ఆందోళన, తదేదనలతో చితము స్థిమితము తప్పిన స్థితిలో ధృతరాష్ట్రుడు పుండి విదురుని పిలిపించగా ఆ విదురుడు చెప్పిన నీతులలో ఈ పాలకవర్గ పక్షుల లక్షణములు వివరించబడినవి రాజుకు చక్కని తెలుగు బోధయాయి వర్ణముగా రూపొందించబడినది. ఆ పద్యములలో కావమలను ఈవాడు మన శాసనసభలు లోకసభలు రాజ్యసభలు పంచాయతీసమితులు జిల్లాపరిషత్తులు మండలాధ్యక్షులు అన్నీ పరిశీలించి అనువర్తించుటకు అత్యవసరముగా యున్నది.

వెనుకటి అర్థశాస్త్రములన్నీ రాచరిక విధానమును దృష్టిలో పెట్టుకొని రాయబడినవి అయినప్పటికీ రాజుల సార్వభౌమాధికారమూ వారసత్వము అన్న రెండు మినహాయించిన ఆవాటి రాజులకూ నేటి పాలకులకూ వారసత్వంచేసే అనంద వైభవ విలాస, విపోద, కీడలలోనూ చూపించే అధికార దర్పాలలోనూ యే మాత్రమూ తేడా కానరావడం లేదు.

ఈవాడు జాతీయత, భారత ప్రభుత్వము పట రేళలోని కొన్ని మత శకులూ వ్యక్తులూ అపూర్వమైన భక్తి [illegible]ములను ప్రదర్శిస్తున్నారు. వీరి ఈ వైఖరి భారతములోని భీష్ముపేరునిపట్ట

గొట్టిముక్కుల కృష్ణమూర్తి

ధృతరాష్ట్రుని ఆలింగనమువంటి విజాయతి గుర్తు. ఈ యథార్థము దేశం లోని ప్రతిమూలనా మెల్లగా బయట పడుచున్నది

మహాభారతములో [illegible] యుడు పాండవులవద్ద కౌరవులపక్షాన రాయబారము వెళ తిరిగిరాయుట తర్వాత అక్కడ ఏమి జరిగింది వివరక్ష [illegible] పూర్వము ఆందోళన, తదేదనలతో చితము స్థిమితము తప్పిన స్థితిలో ధృతరాష్ట్రుడు పుండి విదురుని పిలిపించగా ఆ విదురుడు చెప్పిన నీతులలో ఈ పాలకవర్గ పక్షుల లక్షణములు వివరించబడినవి రాజుకు చక్కని తెలుగు బోధయాయి వర్ణముగా రూపొందించబడినది. ఆ పద్యములలో కావమలను ఈవాడు మన శాసనసభలు లోకసభలు రాజ్యసభలు పంచాయతీసమితులు జిల్లాపరిషత్తులు మండలాధ్యక్షులు అన్నీ పరిశీలించి అనువర్తించుటకు అత్యవసరముగా యున్నది.

వెనుకటి అర్థశాస్త్రములన్నీ రాచరిక విధానమును దృష్టిలో పెట్టుకొని రాయబడినవి అయినప్పటికీ రాజుల సార్వభౌమాధికారమూ వారసత్వము అన్న రెండు మినహాయించిన ఆవాటి రాజులకూ నేటి పాలకులకూ వారసత్వంచేసే అనంద వైభవ విలాస, విపోద, కీడలలోనూ చూపించే అధికార దర్పాలలోనూ యే మాత్రమూ తేడా కానరావడం లేదు.

ఈవాడు జాతీయత, భారత ప్రభుత్వము పట రేళలోని కొన్ని మత శకులూ వ్యక్తులూ అపూర్వమైన భక్తి [illegible]ములను ప్రదర్శిస్తున్నారు. వీరి ఈ వైఖరి భారతములోని భీష్ముపేరునిపట్ట

ఇందలి పాలకులకు ధర్మశాస్త్ర పారంగతులా? ఇందలి అంశములకు ఎలాటకైనా యే పార్టీ బాలన అయినా వివరణలు అవసరపడునా? "అర్థశాస్త్ర" అంటే ఉత్తములు అర్థిస్తూ మాడ అయినవారు పక్షపాతులు లేకుంటే అది పక్షపాతమే అవుతుంది! పెద్దమనుషులే అయినప్పుడు ఏమంచితమూ పిప్పాతీతమూ విద్రోహమూ లోకహితమూ ఆరాధ్యమూ అయిన ధర్మముండు. ధర్మరాజేదము లేకుంటా చెప్పలేక ముగమాటాలకూ వాపకుల అభిమానాలకూ లొంగి వంతపాట పాడెవారు అయ్యుంటే కాదట! యాధార్థ్యమూ మంత్రుల ధర్మములూ కాపవ విభాధర్మములూ దేశ ప్రజాధర్మములూ వారికుండకాని నిజ వ్యవసనములూ కార్య వ్యవసనములూ మంత్రుల వ్యవసనములూ మొదలగు వానిని గురించి వివరించిన భాగములను ఈ కాలపు మన ప్రత్యక్ష పరిస్థితిలో అందరూ పరిశీలించి. గ్రహించి అనువర్తించటము అత్యవసరముగా యున్నది.

వెనుకటి అర్థశాస్త్రములన్నీ రాచరిక విధానమును దృష్టిలో పెట్టుకొని రాయబడినవి అయినప్పటికీ రాజుల సార్వభౌమాధికారమూ వారసత్వము అన్న రెండు మినహాయించిన ఆవాటి రాజులకూ నేటి పాలకులకూ వారసత్వంచేసే అనంద వైభవ విలాస, విపోద, కీడలలోనూ చూపించే అధికార దర్పాలలోనూ యే మాత్రమూ తేడా కానరావడం లేదు.

ఈవాడు జాతీయత, భారత ప్రభుత్వము పట రేళలోని కొన్ని మత శకులూ వ్యక్తులూ అపూర్వమైన భక్తి [illegible]ములను ప్రదర్శిస్తున్నారు. వీరి ఈ వైఖరి భారతములోని భీష్ముపేరునిపట్ట

ఇందలి పాలకులకు ధర్మశాస్త్ర పారంగతులా? ఇందలి అంశములకు ఎలాటకైనా యే పార్టీ బాలన అయినా వివరణలు అవసరపడునా? "అర్థశాస్త్ర" అంటే ఉత్తములు అర్థిస్తూ మాడ అయినవారు పక్షపాతులు లేకుంటే అది పక్షపాతమే అవుతుంది! పెద్దమనుషులే అయినప్పుడు ఏమంచితమూ పిప్పాతీతమూ విద్రోహమూ లోకహితమూ ఆరాధ్యమూ అయిన ధర్మముండు. ధర్మరాజేదము లేకుంటా చెప్పలేక ముగమాటాలకూ వాపకుల అభిమానాలకూ లొంగి వంతపాట పాడెవారు అయ్యుంటే కాదట! యాధార్థ్యమూ పవిత్రత్వమూ అన్నట్టిది (కేవలం పొగడారవే ధర్మ (వలాపాలు) ధర్మ మే కాదట! మనసులో ఏదో పేతుపు పెట్టుకొని చెప్పే సత్యము సత్యమే కాదట! నిజమైన సత్యమైనప్పటికీ అది పరిలమై నర్మ (ప్రజా శ్రేయాత్మకమై. శ్రేయాత్మకమైనటి సత్యము అయిఉండవలె నట ఇందులో యేమాటికైనా పవరణ కావలసిన వున్నదా? ఈ ధర్మములు నేటి కాలములకు అనువర్తనీయములు కావా? (అంగా? దేశ ప్రజల హితవు మనపాలోరుచోపిటిని రాజ్యాంగ రథ చోదకులు యీవాటికైనా గమనించవలెను. ముఖ్యముగా మన మను యేవిధంగానో మన ప్రతినిధులుగా నేసికొనుమని పించుకున్నందున మనమైనా గ్రహించి ముందుకైనా మేలు

అది మహాకవి వాల్మీకి రామాయణమున దశరథుని మంత్రుల లక్షణములను సవివరంగా వివరించినాడు. అని నేటి మన మంత్రులందరు విధిగాపాటించవలసినట్టిని ముఖ్యము గా "ప్రజా ధర్మేణరంజయన్. ప్రజాహితం పాలయంకురున్ యథావచన కారణ: ప్రాప్త కాలంతుతే దండం ధారయేయుస్సతే మ్యసి" అన్న కొన్నిటినైన గమనించవలెను. "కాము చెప్పు విధంగా ఆచరించి ప్రజలను పమరర్చి దృష్టితో కాకి గమనమై శక్తి ఆదరములు కలుగునట్లు పాలించవలెను సమయము వచ్చినపుడుదోషిమాత్రుడు కుమారుడైనా దండించి తీరవలెను." ఇందలి నీతి అందరమవరించాలి ఈవాడు.

నేటి దేశ నీతి దృష్ట్యా అందరు మంత్రులూ, అందరు పేరులూ అన్నిచోటా అధికారులూ దేశభద్రతకై కాగలూ. పొదుపుతనమూ అని ప్రజలకు బోధించుచుండుట రోజూ వింటున్నాము. కాని, ఒక్కడైనా కామెంత వరకు ఆ గుణములలో ఆ దర్శంగా ముందు కొచ్చినది ప్రకటించుట యెక్కడైనా విన్నామా, ఆనలు ప్రచారము చేయుటకు ముందు అనువరించ వలసిన విధులు కొన్ని మనకాలనీతులలో వెనుక చెప్పబడి ఉన్నవి అవిపరిశీలనీయమనకూ అధికి బోధ ఆదరణ ప్రచారణ అనెడి వాటుగు అంతస్థులు ప్రతివిషయమునూ మొదటగా అధ్యయనము చేయాలి చాతదువరి తగిలింపు చేసికొనాలి తర్వాత అవరణలో తాము పెట్టుచూ దాని తర్వాత ఇతరులకు ప్రోత్సాహం చేయాలి. ఈ వాడు మన పెద్దల్లో యెవరు ఇలా దిస్తున్నారు? గుండె మీద చేయి పెట్టుకొని మనవు పరచ మనండి అందుకేవారి ప్రోత్సాహాలు గాలిలో వేలపిండివలెనగుతున్నవి ఇందలి యాచార్థము అలోచించగా గ్రహించిన అంగీకరించుటకు అభిమానం అడ్డువచ్చినో ఆలోచిస్తే ప్రజలమైన మనలో జాతీయ చైతన్యం లోపమని చాట చెప్తున్నారు.

పరిపాలకులవర్తనలూ పాలనా పద్ధతుల విధానముల పట్టియేదేశపరిస్థితులు మారుచుండుమ నేటి దేశ ప్రజలూ ఉందురు. నీతిసూత్రము అను గ్రంథంలో ముఖ్య మంత్రులూ అమాత్య వర్గాలు కావల వలసినట్టిని లక్షణములు స్పష్టంగా తెల్పబడినవి.

ప్రధాన పాలకుడైనట్టివాడు పదక్షుడు (పథకాలు) యందు స్వయంగా కాస్పందదగలవాడూ, న్యాయ నిర్ణయంలో నిగ్రహంతో చెప్పగలవాడూ జ్ఞానవశక్తి పొమర్థ్యములు గలవాడూ బలవంతుడు స్థారీ నేంద్రియుడూ చతురంగములు (చదరంగములుకాదు) నూ, దేశ కాలములూ యెరిగినవాడూ, అజ్ఞాధారకదండనీతి పొమర్థ్యములు గలవాడూ నిరిర శిల్పకళా కౌశల్య వంతుడూ. కాణిజ్యాది వివిధ రంగముల లోతు పాతులు మూలముట్టగా తెరిగినవాడూ. దేశమున ఒడుదుడుకులు నెదిరించి. నిర్భయంగా ప్రతిక్రియల పరాక్రమన చేయగలవాడూ దేశ. కాల. ప్రజా పరిస్థితులూ, దృక్పథములూ గ్రహించి వారికను వారికను కార్యకరణ శక్తి పొమర్థ్యములు గ

వాణిజ్యభూమి

గోల్డ్ బాండ్ జారీ ప్రభావం గా బొంబాయి స్టాక్ మార్కెట్లో విరివిగా వ్యాపారం

బొంబాయి అక్టోబరు 20

నేడు ప్రభుత్వం ప్రకటించిన 16 సంవత్సరాల బంగారం బాండు మరో రెండు రకాల బాండ్ ప్రతిపాదనగా బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం విరివిగా జరగడానికి దోహదమిచ్చాయి నిన్నరాత్రి ఈ బాండ్ల వివరాలు ప్రకటించడానికి కారణంగా నేటి ప్రారంభ ధరలు నిన్నటి ముగింపు ధరల కంటె హెచ్చుస్థాయిలో ఉన్నాయి సెంచరిమిల్స్ షాటాలతోపాటు పెక్కు కంపెనీల షాటాల ధరలు మరింత పెరగుదలమూపాయి. అయితే కేపనల్ రేయాన్స్ షాటాలకు ఒక ప్రముఖ అవరేటరు విడుదలపియడంతో షాటి ధర ఒక్కసారిగా రిరూపాయలు తగ్గింది

మొత్తంమీద వ్యాపారం భారీ ఎత్తున జరిగింది

దీపావళి పండుగ సందర్భంగా బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజి 22వ తేదీ నుండి 25వ తేదీవరకు మూసివుంటుంది

ముగింపు ధరలు (అక్టోబరు 20)

స్టీల్స్:- టాటాఅరియర్ 142-25 ఇండియన్ ఐరన్ 24-63.

టెక్ స్టయిల్స్:- సెంచరిమిల్స్ 519-00 ఫ్లాడర్ 356-00 కోహినూర్ 265-50, బొంబాయిడైంగ్ 58-80.

మిశ్రమజాబితా:-

కేపనల్ రేయాన్స్: 380-00 టాటా ఇంజనీరింగ్ 210-00 వోల్టాస్ 184-00, బేలాపూర్ సుగర్ 165-00 ఇండియన్ డైస్టఫ్ 167-50. గ్వాలియర్ రేయాన్స్ 84-0, సిండియా స్టీమ్ 18-24 హిందుస్తాన్ మోటార్స్ 15-24 బొంబాయిబర్మా 43-25 టాటా కెమికల్స్ 18-44 ప్రిమియర్ ఆటో 69-2) ప్రీమియర్ కన్జ్యూమర్ 209-50: అపోసియేటెడ్ సిమెంట్ కాంపెనీ 147-00.

యూనిట్ రేటు

బొంబాయి. అక్టోబర్ 20

రేపటినుంచి (20వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు:

అమ్మకపుధర 10-15 తిరిగి కొనుగోలుధర 10-00.

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు అక్టోబరు 20

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలోని నిన్నటి మందకొడి ధోరణి నేడుకూడా కొనసాగి తగ్గుముఖం పట్టింది. అయితే కొన్ని షాటాలోని రెండు కంపెనీల షాటాలకే పరిమితమైనాయి.

టెక్ స్టయిల్స్‌లో మదురమిల్స్ షాటాలలో స్వల్పంగా ముగింపుధర స్థాయిలోనే బేరాలు జరిగాయి

మిశ్రమ జాబితాలోని వాల్టియా సిమెంట్స్ షాటాల ధర 10 పైసలు తగ్గింది.

మిగిలిన అన్ని కంపెనీల షాటాల నిర్వహణం చేయబడకుండాయి.

ముగింపు ధరలు (అక్టోబరు 20)

బాయిదా జాబితా -

దక్కన్ సుగర్స్ 9-65 బూమౌంటెన్ 2- 7 కొచ్చిన్ మలబార్ 6-60 కళ్యాణిడేబెడ్ కాఫీ 25-8 కొత్తగిరి టీ వ్యాలీ 8- 7, పెరియకరమలై 8-60, లక్కీ 120-00 మదురా 82-75 సౌత్ ఇండియా విస్కోజ్ 101-50 తిరువాన్కూర్ రేయాన్స్ 14-50 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-80 ఆలోక్ లేస్లాండ్స్ 6-00. వాల్టియా సిమెంట్స్ 11-70 ఇండియా సిమెంట్స్ 4-87 మెట్టూరు కెమికల్స్ 12-20.

నగదు జాబితా

సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం 1985) 98-00 4 1/2 శాతం (1986) 99-90 మద్రాసు ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం (1970 92-80 4 1/4 శాతం (1972) 88-25 4 1/2 శాతం (1974 87-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 147-00. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 186-50. వంజారా కేపనల్ బ్యాంకు 19-70.

సుగర్స్:- ఆంధ్రా 10-85 కాలేరు 87-00. ఇలిడి 28-40 కెవిపి 21-50 మైసూరు 17-67.

టీస్:- కైలాస్ 4-30 మలంకరా 15-37 రాజగిరి 25-25 వైకుంఠం 84-20.

టీ:- దేవషోలా 28-50 హైలెయారియా 18-12 హెల్వాండ్ 14 92 కామ్‌మోర్ 26 12 పాంక్రిడ్ 26-12, పీర్ మేడ్ 21-90 యునైటెడ్ నీలగిరి 18-00.

కాఫీ - కాఫీల్యాండ్స్ 16-90 రాజేంద్ర 11-00.

టెక్స్టయిల్స్:- బెంగుళూరు వుల్లెన్ 252-00 బికింగ్ హామ్ 289-20 కోయంబతూరు కాటన్ 156.50 కోయంబతూరు ఫ్యాయోనీర్ 194-00 ధనలక్ష్మి 172-00 మెట్టూరు 188-00 ప్రీమియర్ 248-00. రాజలక్ష్మి 77-00. వాసంత 212-00. వెంకటేశ 184-00.

సిమెంట్స్:- ఒరిస్సా 9-90.

కెమికల్స్:- ఫ్యాక్స్ 8-50. తిరువాన్కూరు కెమికల్ 17-82

ట్రాన్స్పోర్ట్:- సాండర్స్ మోటార్స్ 10-00. ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ 168-00.

మిశ్రమ జాబితా:- బిన్నీ 260-10 కార్బొరేండమ్ 174-00 మద్రాసు రబ్బర్ 8-05 పారికెట్ 2-40 రాయలిండియా 109-50 టెక్ ఫ్యూటుల్స్ 112-00 యునైటెడ్ ప్రొడక్ట్స్ 19-05 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్ 175-70

నూనెగింజల మార్కెట్

బొంబాయి అక్టోబరు 20

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్ లో ధరలు పెరుగుదల చూపాయి మొత్తంమీద అమ్మకాలలో 4 వేల బాలీడీల వ్యాపారం జరిగింది

అముదాలు వీపీలీ ప్రారంభధర 104-00 ముగింపు ధర 103-87 గరిష్ఠధర 104-7 ముగింపుధర 104-37

అవిసెలు వీపీలీ 122-00

వేరుసెనగ రెడీ 75.00

వేరుసెనగ నూనె రెడీ 80-75

హైదరాబాద్ అక్టోబర్ 20

అముదాలు 99-00

అముదం 20-60

వేరుసెనగ 117-00.

వేరుసెనగ నూనె 28-75

వేరుసెనగ కేకు 81-50

ప్రతి మార్కెట్

బొంబాయి అక్టోబర్ 20

బొంబాయి ప్రతివారాబజార్ మార్కెట్ లో వ్యాపారం నేడు నిదానంగా జరిగింది మొత్తం మీద 1500 బేళ్ల వ్యాపారం మాత్రం జరిగింది.

ఐ.సి.సి. విదర్భ ఎమ్ పి: వీర్ వార్ (మూర్తి) ప్రారంభధర 907-75 ముగింపుధర 908-50

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

(లేఖా) అక్టోబర్ 20

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో పెక్కు షాటాల ప్రారంభ ధరలు నిన్నటి ముగింపు ధరల స్థాయికి హెచ్చుగా ఉన్నాయి కొన్ని కంపెనీల షాటాల ధరలో నిన్నటిపెరుగుదల ధోరణి నేడు కూడా కొనసాగింది

ముగింపు ధరలు అక్టోబరు 20)

గవర్నమెంట్ సెక్యూరిటీలు -

బిహార్ జనపనార 28-25 బుర్రాబజార్ కొన్గు 18-60 కలకత్తా జనపనార 12-26 డన్లప్ రబ్బర్ 26-88 గెస్ కెన్ విలియమ్స్ 18-25 ఒరిస్సా సిమెంట్ 10-30 హిందుస్తాన్ మోటార్స్ 15-22 జెస్కో 6-12, ఇండియన్ అల్యూమినియమ్ 28-25. కెరోరామ్ ఇండస్ట్రీస్ 21-50 ఇండియన్ కాపర్ 2-48 ఇండియన్ ఐరన్ 24-84 టైపూర్ ఉద్యోగ్ 4-19 ఓరియంట్ పేపర్ 28-95 రోహతాస్ ఇండస్ట్రీస్ 7-19.

వాస్తవ గవర్నమెంట్ సెక్యూరిటీలు:- 3 శాతం 1970-75) 87-25 4 శాతం 1969) 98-15 4 1/2 శాతం (1971 99-55 4 1/2 శాతం (1972) 97-65. 4 1/2 శాతం పశ్చిమ బెంగాల్ (1976 94-10. 4 1/2 శాతం ఉత్తరప్రదేశ్ (1970 96-80 4 శాతం ఒరిస్సా 1969 94-25 4 1/2 శాతం ఒరిస్సా 1974 87-25 5 1/2 శాతం బీహార్ (1977) 93-50

బ్యాంకులు:- హిందుస్తాన్ కమర్షియల్ బ్యాంక్ 9-75 యునైటెడ్ బ్యాంక్ 10-00 7-4

కాటన్స్:- భారత కామర్స్ 18-87 జయశ్రీ కాటన్ 11-81. న్యూ విక్టోరియా 0-75 సెంట్రల్ 10-25

జూట్:- బెంగాల్ 175-00. వేరియా 18-94, భద్లోరా 4-50 ఈస్ట్ ఇండియన్ 21-44 కాక్రపి ఝూరియా 19 19

జనపనార:- కేపనల్ 14-56 మాడియా 7-00. మోహన్ 11-37

సిమెంట్స్:- వాల్టియా భారత 11-75.

కెమికల్స్:-ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్ 21-12 కపోరియా 5 87

ఎలెక్ట్రికల్స్:-కలకత్తా 14-19

ఇంజనీరింగ్స్:- జయ్ 12-37

ఇనుము స్టీల్:- రూపీజనరల్ 11-81 విల్లిమన్లైట్ 4-87 మెటల్ బాక్స్ 5-50 బిటిష్ వెలుంట్స్ 18-75 బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 7-50 ఎలెక్ట్రిక్ కన్స్ట్రక్షన్ 11-56 హిందుస్థాన్ డెవలప్‌మెంట్ 4-03 హిందుస్థాన్ అల్యూమినియమ్ 18-12 ఇండియా కార్బన్ 11-31, ఇంటెక్ స్టీల్స్ 4.87, ఇండియన్ అల్సిజన్ 17-31 మెటల్ బాక్స్ 28-00 మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ 7-37 ఫిలిప్స్ కార్బన్ 11-25. రాలీఇండియా 111-60. యూనియన్ కాస్టైడ్ 22-50 ఆలోక్ పేపర్ 4-00 బిల్లారీ పూర్ 15-06 నిర్మూర్ 11-12 ఇండియాస్టీమ్ పేపర్ 6-25 బరూంపూర్ సుగర్ 2-62 రజాబులాండ్ 7-37 (శ్రీ) కృష్ణగ్యాస్ 7-75 మెథోనిట్ 11-75

ప్రిఫెరెన్స్ షాటాల జాబితా:- భారతీస్ 48-50 కలకత్తా సిల్క్ 10 శాతం) 95-00 బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 102-00 కలకత్తా ఎలెక్ట్రిక్. 6-62 గ్యాంబెస్ జనపనార 92-00 గారిపూర్ 86-50.

బొంబాయి మార్కెట్

బుధవారం, 20-10-65

కెండి రెడి	299-50
లవంగాలు	3[illegible]-00

కరాచీకి తుదిహెచ్చరిక చెయ్యాలని జనసంఘ నాయకుని సూచన

మౌంట్ మౌంట్ అక్టోబర్ 20 (పి టి ఐ) యుద్ధవిరమణకు ఇచ్చిన 24 గంటలలోగా నిలిపివేయక పోతే అక్రమిత కాశ్మీర్ నంతా భారత సైన్యాలు పాకిస్తాన్ నుండి తమకోంటాయని పాకిస్తాన్‌కు చివరి సారిగా హెచ్చరిక చేయాలని భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు

మహారాష్ట్ర జనసంఘ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ శ్రీనగర్ లోని కాశ్మీర్ లోని ఇతర ప్రాంతాలలోని పాకిస్తానీ దుండగులు తిరిగి కల్లోలం రేకెత్తించాలని ప్రయత్నిస్తున్నారుగా బట్టి పరిస్థితి పాకాలలో మరి సైనికులకు జాతీయాభిమానులకు విరిగా స్థిరవిశ్వాసములేర్పరచాలని శ్రీ వ్యాస్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు కాశ్మీర్ అధ్యక్షుడు యుద్ధపద్ధతులలో పూర్తి తర్ఫీదు ఇవ్వాలని శ్రీ వ్యాస్ సూచించారు.

ఇటీవలి భారత-పాకిస్తాన్ పోరాట సమయంలో మిగతా దేశాలన్నిటికంటే సోవియట్ రష్యా అవలంబించిన వైఖరిని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి అభినందించారు రిపా ప్రసిద్ధ సోషలిస్టు మిత్రదేశం భారతి మనం వర్ధిల్ల కృతజ్ఞులము అని శ్రీ వాజ్‌పేయి చెప్పారు

వైమానిక దళానికి రాష్ట్రపతి ప్రశంస

చండీగఢ్ అక్టోబర్ 20 పి టి ఐ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం ఇక్కడ వైమానికదళ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు వైమానికదళం ఇటీవలి పోరాటంలో సాధించిన మహావిజయాలకు యావజ్జాతి గర్విస్తున్నదని రాష్ట్రపతి అన్నారు రాష్ట్రపతి రేపు ఉదయం న్యూఢిల్లీ నుండి సిమ్లా వెడుతూ ఇక్కడ కొద్దిసేపు ఆగారు

సోషలిజంలో నందా దృఢ విశ్వాసం

న్యూఢిల్లీ అక్టోబర్ 19 యు ఎన్ ఐ

సోషలిజంలో తనకు ఇప్పటికీ విశ్వాసం ఉన్నదని అయితే ఈ విషయంలో తనకుగల భ్రమలు ఇప్పుడు తొలగిపోయినవని కేంద్రహోంమంత్రి గుల్జారీలాల్ నందా అన్నారు.

స్వార్థులు వ్యక్తిగతప్రయోజనాలకు ప్రజాస్వామ్యాన్ని తొలగించడం సులభమేనని తాను ఒకప్పుడు భావించేవాడనని వారు తాలా బలవంతులనీ సమాజంలోకి వెళ్ళుతున్నంతసేపు దృఢంగా పాతుకొని పోయివున్నారని ఇప్పుడు గ్రహించానని ఆయన అన్నారు.

యు యు ఐ ప్రతినిధి నేడు శ్రీ నందాతో జేసిన ఇంటర్వ్యూ వివరాలలో ఆయన పై విధంగా అన్నారు "సోషలిస్టు పద్ధతులు ఎన్నో చేయవలసి ఉన్నవి చేయలేదని నేను అంగీకరిస్తున్నాను" అని శ్రీ నందా అన్నారు.

ఎన్నో రకాలు మరింత శీఘ్రగతిని సాధించవలసి యుండెను చేయవలసిన పని లెన్నో చేయలేక పోడమేగాక ఇతరులకు సాధించిన విషయాలు కూడా చాలావరకు కాగితాలపై మిగిలిపోయినవి

ఈ విషయంలో భూపంపకరణలను ఉదాహరణగా తీసుకోవచ్చునని శ్రీ నందా అన్నారు

"చట్టాలు రూపొందించడంతోనే సరిపోదు న్యాయమైన పద్ధతిపై దున్నే వారికి కందరికి భూములు పంచాలి చట్టాలు లేకేమి? చట్టం ఉండనేఉంది కాని అమలు జరగడంలేదు అని ఆయన అన్నారు

నూతనమైన మార్పులకై కొంత క్షమి ప్రారంభమయినది. కొంత పురోగమనం అయితే సామాన్య ప్రజలలో కార్యదీక్ష ఉత్సాహం, త్యాగశీలత పెంపొందాలంటే సంపన్న వర్గాలు ఇతోధికంగా త్యాగంచేయాలి ఇప్పుడు చెప్పున్న త్యాగం ఎక్కడికి సరిపోదు అని శ్రీ నందా అన్నారు

"మిత్రా మార్పు వచ్చిందని పోషణ శాఖ ఉద్యోగిని చెప్పారని అంటువిజ్ఞాన ఉద్యోగిని చెప్పారని అంటున్నారు ఇది ఎంతవరకు నిజం? " అని ప్రశ్నించగా లేదు. పూర్వంకంటె ఇప్పుడు మరింత గట్టి సోషలిస్టును" అని ఆయన సమాధానమిచ్చారు "ఒక విషయం గమనించాను లోపాలు ఉన్నవి పరిపాలనాయంత్రాంగం అధికారం ఉక్కుచట్టం తదితర పరిమితులు లేవో ఉన్నవి ఇంత మాత్రాన వాటి విశ్వాసం సడలిపోలేదు ప్రణాళికా యోజనపథకాలు పాలకులన్నిటి ఆదర్శాన్ని సడలించకపోవడం ఎంత కష్టతరమయిన విషయమో ఇందులకై ఎంత నిరీక్షణమంగా పోరాటం కొనసాగించవలసి యుంటుందో వారుఇప్పుడు బోధపడినది" అని ఆయన అన్నారు

నగరంలోని అన్ని వీధులకు పేర్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 20

ఎట కేలకు హైదరాబాద్ నగర వీధులకు నామకరణం చేయడానికి మునిసిపల్ కార్పొరేషన్ వారు నిర్ణయంగైకొన్నారు

కార్పొరేషన్ నిటి ఇంజనీరు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుతానికి ప్రయోగరీత్యా హిమాయత్ నగర్ ప్రాంతంలోని రోడ్డుకు వీధులకు పేర్లు పెట్టి ఆ పేర్లను తెలిపే బోర్డులు వ్రాయించి పెట్టారు. పోస్టల్ అధికారులు తదితరులకు ఈ పద్ధతి నచ్చినట్లయితే త్వరలో నగర ప్రాంతాలలో కూడా ఇదేవిధంగా వీధుల నామకరణం జరుగుతుంది

అనవసరమైన చిక్కులు రాకుండా ప్రధాన వీధులకు మాత్రం అనేక పేరు పెట్టి చిన్న చిన్న వీధులకు నంబర్లు పెట్టిస్తున్నారు

ఇంగ్లీషులో బోర్డులు

మొదట బోర్డులు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయిస్తున్నారు విధివేగ మునిసిపల్ వర్గాల బాస్ నందలి ఆవిధిలో ఉన్న ఇళ్ళ వద్ద బోర్డులమీద ప్రాంతీయ బోర్డులపైన ఇంగ్లీషుతోపాటు తెలుగు లేదా ఉర్దూ భాషలో ఆయా వర్గాలలో ఏ భాష ప్రధానంగా ఉంటే ఆ భాషను చేర్చ వలసిందిగా శ్రీ డి. గోపాల్ రెడ్డి కెవియట్‌పాలు ముసిరికి ఉత్తరానికి కొత్తగా అభివృద్ధి చెందిన ప్రాంతాలలో ఇంగ్లీషు తెలుగుకు ప్రయోగిస్తే పాతనగరం ప్రాంతాలలో ఉర్దూకు స్థానం ఉంటుంది

ఇదివరకే వ్రాయించి పెట్టిన బోర్డులను కమిషనరు తదితర అధికారులు త్వరలో పరిశీలించనున్నారు. పోస్టల్ స్టాటిస్టికల్ డిపార్టుమెంట్లు అధికారులను కూడా అభ్యర్థించారు

వీధులను నామకరణం చేయాలని దశాబ్దం కాలం నుండి నగర ప్రజల ఆందోళన జరుగుతున్న విషయం ఆంధ్రభూమి పాఠకులకు విదితమే

వ్యాపారస్తుల దేశభక్తికి గీటురాయి

కలకత్తా అక్టోబర్ 20 (పి.టి ఐ)

పెద్ద వ్యాపారులు తమకుతామై బయటకువచ్చి ఎగవేసిన పన్నులను చెల్లించి తమ దేశభక్తిని ప్రదర్శించుకొంటు సంతోషించి పాడినవి బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్ అన్నారు

పత్తిరైతులకు బట్టి వేతనాలు ఇచ్చే ప్రతిపాదనపై కార్మిక సభలోచర్చ

కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబర్ 20

ఈ నెలాఖరున న్యూఢిల్లీలో జరిగే భారత కార్మిక సభలో వేతనాలను ఉత్పత్తితో ముడిపెట్టే సమస్యను గూర్చి కేంద్రకార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ చెప్పారు

అధికోత్పత్తి రేటిన కార్మికులకు పోగా హాం ఇవ్వడానికై జీతంపైన కొంత మొత్తం చెల్లించాలని కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ప్రతిపాదించినది

పారిశ్రామిక సంస్థలలో కార్మికులను భాగస్వాములుగా గుర్తించే విషయాన్ని కూడా సభ పరిశీలించవచ్చునని యీ రెండు అంశాలను పరిశీలించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించవచ్చునని కూడా తెలుస్తున్నది

ప్రభుత్వ అనుసంధానుల ఉద్యోగులకు పారిశ్రామిక వివాదచట్టం వర్తించకుండా చేయడం సమాజ సౌకర్యాలు కల్పించడం ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రతిపాదించినది ఈ రెండు ప్రతిపాదనలను కార్మిక సంఘాలు కార్మిక మంత్రిత్వశాఖ కూడా వ్యతిరేకించాయని శ్రీ సంజీవయ్య చెప్పారు.

కర్నూలు, అనంతపురం జిల్లాలలో బాలగురోజుల పర్యటన అనంతరం శ్రీ సంజీవయ్య నేడిక్కడకువచ్చారు ప్రస్తుత ఆర్థికపరిస్థితి దృష్ట్యా కార్మికులు తమ కోర్కెల సాధనకై పట్టువిడుపు రాదంటూ గైకొన్న నిర్ణయంపట్ల శ్రీ సంజీవయ్య హర్షం ప్రకటించారు

గోల్డ్ బాండ్లలో మదుపు పెట్టాలని మహిళలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్ అక్టోబర్ 20

గోల్డ్ బాండ్‌లో మదుపు పెట్టి పొదుపుచేయాలని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా మహిళలకు విజ్ఞప్తి చేశారు

జాతీయపొదుపు పథకాలకు దోహదపడే విధంగా సంవత్సరంలో పొదుపుచేసిన డబ్బుకు ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా విజ్ఞప్తి చేశారు

శక్తివంతమైన పొదుపు ప్రణాళికను సమర్థవంతంగా కొనసాగిస్తూ ఉన్నప్రజాస్వామ్య వ్యవస్థను మత సమానత్వమనే విధానాన్ని కాపాడుతూ దేశానికై ఎటువంటి త్యాగానికైనా చెప్పడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రధాన లాల్ బహదూర్ శాస్త్రి వచ్చే వారంలో నగరానికి రానున్నారని నగరంలో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తారని. గోల్డ్ బాండ్‌లో మదుపు పెట్టడానికై రాష్ట్ర ప్రజలు ఆసక్తి చూపడం ఈ సందర్భంలో ఒక నిధిని సమర్పించాలని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బహిరంగసభకు రాష్ట్రసమాచార శాఖమంత్రి శ్రీ వి వి గురుమూర్తి అధ్యక్షత వహించారు

లక్నోలో బ్రిటిష్ లైబ్రరీ ఎదుట విద్యార్థుల నిరసన ప్రదర్శన

ప్రదర్శకులపైపోలీసులలాఠీచార్జీ

లక్నో అక్టోబర్ 20 యు ఎన్ ఐ

నేడిక్కడ బ్రిటిష్ లైబ్రరీఎదుట నిరసన ప్రదర్శన జరిపిన యూనివర్శిటీ విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జీ చేశారు.

విద్యార్థులు మూడు గంటలపేపు ప్రదర్శనలుజరిపి లైబ్రరీ బోర్డును తొలగించారని తెలిపారు

బ్రిటన్ అనుసరించిన పాకిస్తాన్ పక్షపాత వైఖరి బ్రిటన్‌లో పాకిస్తాన్ అనుకూల ప్రచారంపట్ల నిరసనగా విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

శ్రీమతి ఇందిరాగాంధీ గాంధీపట్టణం సందర్శన

గాంధీరోడ్ అక్టోబర్ 20 (యుఎన్ ఐ)

కేంద్రసమాచార ప్రసారశాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కాకినాడ్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాతోకలిసి నేడు కొన్ని ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలను, గాంధీపట్టణాన్ని సందర్శించారు.

గాంధీపట్టణం పాకిస్తాన్‌లోని పెషావర్‌కు 8వ తేదీ వాడు మన సైనికుల స్వాధీనమైనది

పాయింతాలం మీద కాశ్మీర్ పై నిజ అస్త్రతిని సందర్శించి జవాన్లకు బహుమతులను పంచిపెట్టారు.

చిన్న పత్రికల దర్యాప్తు సంఘ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ అక్టోబరు 20

చిన్న పత్రికల దర్యాప్తు సంఘం నివేదికను సంయోధ్ర శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నేడు కేంద్రసమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ వి ఆర్. పట్టాభిరామన్‌కు లాంఛనంగా సమర్పించారు

రాయలసీమ జిల్లాలలో క్షామ పరిస్థితులు

కేంద్ర మంత్రి సంజీవయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 20

ఈ వేసవిలో వర్షాభావం వలన కొన్ని రాయలసీమ జిల్లాలలో క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ చెప్పారు

కాలుగు కోస్తా జిల్లాల పాటు కర్నూలు, అనంతపూర్ జిల్లాలు పర్యటించి ఈ ఉదయమే శ్రీ సంజీవయ్య ఇక్కడికి వచ్చారు. ఆ జిల్లాలలో నేడు కొనగవంటి ఎండలు పూర్తిగా దెబ్బతిన్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు ఆ జిల్లాలో ప్రజల దుస్థితి పరిస్థితులను గురించి ప్రధాని మంత్రికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రికి తాను చెప్పి ఎంతవరకు సహాయం చేయటానికి వీలుంటుందో అంత సహాయం చేయిస్తామని సంజీవయ్య అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం కూడా సత్వరఅవసరచర్యలు తీసుకొంటుందని ఆయన ఆశించారు.

కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యతో కలసి శ్రీ సంజీవయ్య రాయలసీమలో అనేక గ్రామాలు పర్యటించి, అనేక బహిరంగసభలలో భారత-పాకిస్తాన్ పోరాటాన్ని గురించి వివరించారు.

రేపు ప్రొద్దున శ్రీ సంజీవయ్య తిరిగి ఢిల్లీకి వెళ్తారు.

రాష్ట్రంలో ప్రాజెక్టుల పరిశీలనకు కె. ఎల్. రావు పర్యటన

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (యు.ఎన్ ఐ)

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు అక్టోబర్ 21 నుండి భారంగోజులపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులను సందర్శిస్తారు.

సుంకాలవల్ల ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ. అక్టోబర్ 20 (యు ఎన్ ఐ) 1965-66 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలలలో వివిధ మంత్రాలవల్ల 658 కోట్ల 8 లక్షల ఆదాయం వచ్చినవి గడచిన సంవత్సరం ఈ మంత్రాలవల్ల ఆదాయం 669కోట్ల 7 లక్షలుమాత్రమే ఉన్నది.

'స్టీల్ వెండర్'లోని భారత సామగ్రిని తిరిగి ఇప్పించేందుకు చర్యలు

బొంబాయి అక్టోబర్ 19 (పి.టి.ఐ)

"స్టీల్ వెండర్" అనే అమెరికా కంపెనీ ఓడమీద పాకిస్తాన్ జప్తు చేసిన 8 800 టన్నుల భారత సామగ్రిని తిరిగి ఇండియాకు ఇప్పించటానికి అమెరికా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొంటోందని కంపెనీ చైర్మన్ (శ్రీ) కెడబ్ల్యు ఆన్సన్ నేడు ఇక్కడ చెప్పారు.

(నిన్న ఈ కంపెనీ ఓడ విషయమై మాట్లాడుతూ అమెరికా ఓడ కంపెనీ భారత సామగ్రిని సెప్టెంబర్ 12వ తేదీన బొంబాయిలోకి దించివేసి యుంటే ఈ పరిస్థితి పర్యవసియుండదని కేంద్ర రవాణా శాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు.)

పుదీన	90-00
పొగరకు	7500-00
కర్పూరం	27-00
మిరియాలు	209-00
కొబ్బరిమూట	61-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	75-00
నిజాం	75-75
కోరమాండల్ రెడీ	77-50
అవిసె చిన్నవి	68-00
అవిసె పెద్దవి	64-75
అముదాలు (మద్రాసు)	47-50
అముదాలు పెద్దవి	47-25
వేరుసెనగ నూనె	80-75
అవిసె నూనె	27-50
అముదం (మొదట)	22-00
అముదం (రెండవ)	19-75

వసుధైక కుటుంబ స్థాపనకై కృషి

సిమ్లా ఉన్నత విద్యా సంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

సిమ్లా, అక్టోబర్ 20 యు ఎన్ ఐ

ప్రపంచంలోని వివిధ జాతులువర్గాల మధ్య సంఘర్షణలను నివారించి ప్రపంచ ప్రజల మధ్య మైత్రి పరస్పర సహకారాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇక్కడ రాష్ట్రపతి భవనంలో అడ్వాన్స్డ్ స్టడీస్ ఇన్స్టిట్యూట్ కు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పై విధంగా అన్నారు.

కమ్యూనిస్టు దేశాలు ఇతర దేశాల మధ్యఉన్న ఉక్కుతెరకూడా ఇప్పుడు తొలగిపోతున్నదికాబట్టి వివిధ దేశాల ప్రజల మధ్య పరస్పర అవగాహనమైత్రి పూర్వక సంబంధాలను నెలకొల్పడానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా కలదు అనిడాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ఒకమనిషి తనతోటి మనిషిపట్ల పరస్పరచుకుంటున్న అభిప్రాయం అనుపరిమ్మన్న వైఖరిలో ఉన్న లోపాలు పట్ల సంఘర్షణలు పర్యవసిస్తూ ఉన్నాయని ఈ లోపాలను తొలగించడానికి ఇన్స్టిట్యూట్ కృషి చేయాలని ఆయన అన్నారు.

ప్రజలు ఒకటితరువాత మరొకటిగా ఏదోఒక విషయంపై మిక్కిలి ఉన్నత పథంపై పోరువ్వారుకాబట్టి ఈ పనిని తాంచల్యాన్ని అరికట్టడానికి మార్గం అన్వేషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శాస్త్ర విజ్ఞానాన్ని కళలూ, సాహిత్యాన్ని మానవాభ్యున్నతికై వినియోగించాలనికి ఆయనఅన్నారు.

వసుధైక కుటుంబం

ఈ ఇన్స్టిట్యూట్ ఆధ్యక్షుడు "మతమూ-సమాజము" అను అంశంపై ఏర్పాటయిన చర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ ప్రపంచ ప్రజలమధ్య సౌభ్రాతృత్వ భావన ప్రేమ పరస్పర సామరస్యతా సౌహార్దములను పెంపొందించి "ఎల్లలోకము ఒక్క ఇల్లుగా" వసుధైక కుటుంబముగా రూపొందించుటకు కృషి చేయాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

ఆ వర్జీనియా రుచిని ఆస్వాదించండి!

శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు యొక్క సంపూర్ణమైన తమ్మదనమును తవి చూ

ఇండియా పైమాన్సిలో దాడి జరపడానికి పాక్, చైనాల కుట్ర

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు ఎన్ ఐ)

భారత దేశం నుండి కాశ్మీర్ లోయను వేర్పాటు చేయడానికి చైనా, పాకిస్తాన్‌లు కుట్రపన్నినట్లు దౌత్యవర్గాల ద్వారా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఈ విధంగా కుట్రపన్నడంవల్లనే తుది క్షణంలో పోరాటవిరమణకు అయూబ్ ఖాన్ అంగీకరించాడు 22రోజులపాటు యుద్ధం జరిగిన అనంతరం పోరాట విరమణకు పాకిస్తాన్ అంగీకరించినవిషయం పాఠకులకు విదితమే

కాశ్మీర్ సమస్యను భద్రతా మండలి పరిష్కరించలేని పక్షంలో తాము మళ్ళీ యుద్ధంచేస్తామని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫీ ఎ భుట్టో ప్రకటన చేయడానికి కూడా ఈ కుట్రయే కారణం పాకిస్తాన్‌కు అనుకూలంగా కాశ్మీర్ సమస్య ఆరువారాల లోగా భద్రతా మండలి పరిష్కరించని పక్షంలో చైనా, పాకిస్తాన్‌లు రెండూ కలసి ఇండియాపై దాడి చేయడానికి పథకాన్ని రూపొందించుకున్నాయి

హిమాలయాలలో మంచు కరిగడం ప్రారంభమైనాక అంటే వచ్చే మార్చిలో కాశ్మీర్ లడఖ్‌లపై పాకిస్తాన్, చైనాలు దాడి జరపాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైనది.

ఈ పథకం ప్రకారం రెండో బెగ్ ఓల్డి జెమ్‌చోక్ ప్రాంతాలపై లడఖ్ మండి చైనా సేనలు ప్రవేశిస్తాయి తద్వారా 11 వేల అడుగుల ఎత్తున చుషుల్ లే వద్ద కల మన విమాన స్థావరాలపై దాడి జరిగే ప్రమాదం కాపలా తుంది

శ్రీనగర్-లేహ్ రోడ్డు అప్పటికే మంచుతో నిండి ఉంటుంది. అయితే పాకిస్తాన్ వారే విధంగా కాశ్మీర్ రంగం నుండి అదిక సంఖ్యలో దండుగులను పంపడానికి యత్నిస్తుంది ఈ రంగంలో పేంగ్, సిగర్ రోడ్డుపై మన సైనికులకు సరఫరా అందకుండా అడ్డుకోగలరు నిరోధించాలని ఈ పథకం వేసారు.

రాజకీయ పార్టీలపై వినోబా విమర్శ

హైదరాబాద్, అక్టోబర్ 20

ఈమధ్యనే విశాఖపట్నం గ్రామదాన యాత్రా సందర్భంలో మాట్లాడుతూ వినోబాభావే మన రాజకీయ పార్టీల మన స్వాతంత్ర్యాన్ని కఠినంగా విమర్శించారు. "ఈరోజు మన రాజకీయ పార్టీలన్నీ ధర్మాసీటుపై జాగ్రత్తగా చూస్తూ ఉన్నాయి. కాని అశక్తతవల్ల చెంచి రేదరు ప్రమాదమూ చేసుకొన్నారో ఇక పార్టీలన్నీ పక్కకు పోతున్నాయి. ప్రమాదం కొద్దిగా తగ్గిందో ఇక ఐక్యత కూడా అస్థాయిలో నే తగుతూ ఉంటుంది. ప్రమాదం పూర్తిగా తొలగిపోయిందో ఇక యీ పార్టీలు కూడా తమ ఐక్యతను ఉపసంహరించుకుంటాయి ఇది మన రాజకీయ పరిస్థితి ఇదికూడా ఒక నైతికత్వమేనా? పాకిస్తాన్ చైనాలు లేకపోతే భారతదేశంలో నైతికత్వం నిర్మూలదా?" అని ఆయన అన్నారు.

ఇండియా ఆహ్వానానికి సింహళ ప్రధాని అంగీకారం

కొలంబో అక్టోబర్ 20 (పి.టి.ఐ)

సింహళ ప్రధాని మంత్రి డడ్లీ సేనానాయకే భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని భారత దేశ పందర్శనకు అంగీకరించారని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

సింహళ దేశ పర్యటన తర్వాత శ్రీ సింగ్ నిన్న విమానంలో ఇక్కడికి తిరిగి వచ్చారు విమానాశ్రయం వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సింహళ ప్రధాని, సదరు సింహళ మంత్రులతో తాను జరిపిన చర్చలు ఉభయ దేశాలకు సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన అన్నారు.

పారస్పరత్వం లేని ప్రజల విషయమై ఇండియా-సింహళ దేశాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం అమలు జరుగగలదని శ్రీ సింగ్ చెప్పారు.

సింధు నదీజలాల ఒప్పందంక్రింద పాకిస్తాన్‌కు చెల్లింపు

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (పి టి ఐ)

సింధు జలాల పంపిణీ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌కు మనం వచ్చే సంవత్సరాలలోనూ మొత్తం కింద ఎనిమిదిన్నర కోట్ల రూపాయలు చెల్లించే విషయాన్ని గురించి ఉన్నత స్థాయిలో నిన్న ఇక్కడ చర్చ జరిగింది

ఈ ఒప్పందం క్రింద మన దేశం ఇచ్చే ధనాన్ని పాకిస్తాన్ రక్షణ కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నదనే విషయం సూచన అయినప్పటికీ దానితో ప్రపంచ బ్యాంకుకు కూడా సంబంధం ఉన్నదికాబట్టి ఆ ఒప్పందాన్ని ఇండియా గౌరవించవచ్చు.

అయితే ఈ ధనాన్ని విదేశీ మారక ద్రవ్య రూపంలో కాక భారతీయ రూపాయిలో చెల్లించవచ్చు.

రాజాజీ ఇంటివద్ద నిరసన ప్రదర్శనలపట్ల రంగా విచారం

న్యూఢిల్లీ అక్టోబర్ 20 (పి టి ఐ)

మద్రాస్‌లో శ్రీ సి. రాజగోపాలాచారి వ్యక్తిగతంగా ఇటీవల జరిగిన ప్రదర్శనలు దురదృష్టకరము శోచనీయమని స్వతంత్రపార్టీ పార్లమెంటుసభ్యులు శ్రీయుతులు ఎన్ జి రంగా సి ఎల్. నరసింహారెడ్డి మందరమణివేలేల్ నేడు ఇక్కడ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

ఆకాశవాణి శుక్రవారం 22-10-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం కార్యక్రమం వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 మా ముఖ్యాంశాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వృందగీతి 7-20 గాంధీ మార్గము 7-45 బిస్మిల్లాఖాన్: షహనాయ్ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 సంకీర్తనం 8-30 ఎస్. పద్మ ఎస్ రాజకుమారి 9-00 ప్రసార సమాప్తి

11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 శాస్త్రీయ సంగీతం (విజయవాడ నుండి రిలే) 1-00 వనితా వాణి (విజయవాడ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 చిత్రసీమ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సయీద్ అహ్మద్ ఖాన్, 2-30 ప్రసారసమాప్తి

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 లలిత సంగీతం 6-00 ఆంగ్లంలో వార్తలు 6-05 పద్మనయనము 6-16 ప్రాంతీయ వార్తలు 6-26 ప్రసంగాంశం 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విశ్రాంతి సంగీతం 7-20 గాంధీమార్గము 7-45 గోటు వాద్యం: నిలయవిద్వాంసుడు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వి లక్ష్మి 9-00 ప్రసార సమాప్తి

మ: 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-05 శాస్త్రీయగానం 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 వార్తికుల కార్యక్రమము 1-00 హైదరాబాద్ స్త్రీల కార్యక్రమము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 జాతీయ వరణ సూచన ప్రసారసమాప్తి

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాద్ వారి 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రసంగాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 కె సెన్ రావుతో పరిచయం 7-30 జయభేరి రూపకం 7-45 సంగీత కచేరి హైదరాబాద్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విశ్రాంతి సంగీతం 9-30 సాహిత్య సందిని 9-45 నేదునూరి కృష్ణమూర్తి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జాతీయ వరణ సూచన ప్రసారసమాప్తి.

(హైదరాబాద్ మాత్రమే)

మ: 11-45 హైదరాబాద్ ఎ వారి 12-05 ప్రసారసమాప్తి

12-30 హైదరాబాద్ ఎ వారి 2-10 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సా: 6-30 హైదరాబాద్ ఎ వారి 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వారి 7-30 జయభేరి రూపకం (తెలుగు) (విజయవాడ నుండి రిలే) 7-55 హైదరాబాద్ ఎ వారి 9-30 హైదరాబాద్ ఎ వారి 9-45 శాస్త్రీయ సంగీతం 10-00 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు 10-30 హైదరాబాద్ ఎ వారి 10-35 నేటి భారత సమగ్రమన, సారాంశ సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, ప్రసారవివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 మా ముఖ్యాంశాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 విశ్రాంతి సంగీతం 7-20 గాంధీమార్గము 7-45 గోటు వాద్యం: నిలయవిద్వాంసుడు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వి లక్ష్మి 9-00 ప్రసార సమాప్తి

మ: 11-45 మాధ్యమిక పాఠశాలలకు (12-05 శాస్త్రీయగానం 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 వార్తికుల కార్యక్రమము 1-00 హైదరాబాద్ స్త్రీల కార్యక్రమము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 జాతీయ వరణ సూచన ప్రసారసమాప్తి

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాద్ వారి 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రసంగాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 కె సెన్ రావుతో పరిచయం 7-30 జయభేరి రూపకం 7-45 సంగీత కచేరి హైదరాబాద్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విశ్రాంతి సంగీతం 9-30 సాహిత్య సందిని 9-45 నేదునూరి కృష్ణమూర్తి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జాతీయ వరణ సూచన సమగ్రమన, సారాంశ సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

256.6 మీ (1180 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

384.6 మీ (780 కిలోహెర్ట్జ్)

సా: 5-30 నుండి రా: 9-30 వరకు

89.42 మీ (3355 కిలోహెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వారి 7-45 ప్రసార సమాప్తి

8-00 హైదరాబాద్ ఎ వారి 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్ట్జ్)

పాలకుల లక్షణాలు

(2వ పేజీ తరువాయి)

రోగ్య సంయుతః
కృత శిల్పః దక్షః ప్రజ్ఞావాన్
ధారణాన్వితః
వృద్ధ భక్తి రక్తశ్చ వైరాణాం
పరిచారకః"

అనగా, ప్రధాని కూడ సంయమం అదర్శ గుణశీలవంతుడై దేశంలోని ప్రజలను అవమానార్థ పరుచు కాకుండా చేయగల్గు వారుండాలి దేశ వ్యవహారాలను సమగ్రంగా తెలిసినవాడూ స్వాభిమానంగల దేశ సంరక్షకుడై వుండాలి అయి వుండవలెను కనుక వాగదిక్కుడూ పంచివిడవడి కలవాడూ, దృఢకాయుడూ స్వస్థచిత్తుడూ కలిగి మధురమైన కాక శక్తి గల వాడూ సమర్థుడూ అవడంలో తక్షణ పతి కియా సమర్థుడూ శీలవంతుడూ తొందరపాటూ తొట్రుపాటూ మాంద్యమూ లేనివాడూ సహనమూ ఆరోగ్యమూ కలవాడూ ప్రజ్ఞుడూ స్వామి ప్రజా శక్తిని మనసాపాలాచరియూ లలో దృఢంగా కలవాడూ అయి ఉండవలెను

శాసన సభాధ్యక్షుని లక్షణములు

"సకదంచి దపసు శ్వేత పర్వత్ర
శుద్ధియాత్మంతం.
కాలస్యాస్యర్థ సద్వాక్య ముపనీత హి
పండితః"

అనగా పండితుడగు అధ్యక్షుడు శాసనసభాసమక్షంగుపవేశించి సమాధిని పొరవేయక ప్రశ్నోత్తర దృష్టిమానిని కాలుడు సైతం చెప్పిన అర్థవంతములూ ఉచితములూ అయిన పలుకులు పేడు ప్రతిపక్షుల సంపోలూ సవరణలు అనుకొందుము అంగీకరింపుము అందరి శాంత్వర్యములను సమంజసమగుతూ చారబుద్ధితో ఆలోచించి అంగీకరింపవలయును.

శామంరక నీతి శాస్త్రములో పై వివిధ కార్యశాయుత లక్షణములతో పాటు కారణి వుండవలసిన వ్యవసాయములు కూడా పవివరముగా, నిర్దుష్టంగా సమగ్రంగా ఆనాటి పొమాత్మ్య కాదముండిన కాలంలోనే ఆ మహాత్ముడు పేర్కొన్నాడు

ప్రభుత్వ (వాటిరాజ వ్యవసాయములు

మాటలు పవసాయములు పరిణామములను దుఃఖ పెట్టుట పేరమునకు మించినవిధి దండనము విధించుట దౌర్జన్యకారమూ దుర్వినియోగమూ అతి వ్యయ మూ చేయుట ఇవ్వదగినవారికి ఇవ్వకుండుట తగని వారికి పుస్తకంగా గ్రాంటులు చేయుట కొందరికి ఇతమని కాగితాల మీద మాత్రం కాంక్షసు లు ప్రాపి ఆ అభ్యర్థి తరువాతి కారమని కాలము పకూ ము ట్ట చేయకుండుట చాన్ని పాదించుకొనుటకు భగీరథ ప్రయత్నాలన్నీ చేసి లక్ష్యసిద్ధికి చేయకానివన్నీ ఆచరించి కావలసినకానివన్ని రెండంతలు ధనము ప్రభుత్వ కార్యాలయాలలో వ్యయపరచుకొన్ని తర్వాత లభించ చేయుట ఇచ్చిన కాని ని అస్థిరంగా అహేతుకంగా రద్దు చేయుట చోరులనే అప్పగ్రతములగు కానినిత్వరగాతిరుగా పూర్తిగా పనులు లభించునట్లు చేయక అందుకు శ్రద్ధ చూపక నిరర్థకం చేయుట పశ్చవ్యయపర చావము చేయుట మొదలగునవన్నియు పాలకాకారము పహించిన వారికి తమకు ఇష్టమైన వ్యక్తియ విషయములనే వారము వజ్ర కవచము ధాలక విధిగా పదలి పెట్టవలసిన వ్యవసాయములు

మంత్రి వ్యవసాయములు

అలస్యం స్వ విశాః దర్ప ప్రమాదో
వైరకారితా
ఇతియూ శ్యోపదిష్టంకాసనిచ వ్యవసాయ
స్మృత

అనగా పై వివరించిన కానిలో పాటు మంత్రి అయినవాడు యత్న పరుడు కాకుండుట మొద్దుతనమూ గర్వమూ అహంకారమూ అవిధేయ కామరవుతనమూ కోపమూ స్వార్థాలపరిరోధములూ విరోధులూ అభివృద్ధి అగుటకు కారణభూతుడగుట కలుషితుడూ వంచకుడూ లోలుడు అగుట మొదలగు వనికూడా పరిత్యజించ వలసిన వ్యవసాయములు

కార్య వ్యవసాయములు

"వస్తు స్వభావ క్షేమ పముద్య మళ్ళ
శక్యేషు మోహో అవముద్యమళ్ళ
శక్యేష్వకాలేషు పముద్య మళ్ళ
విధైవ కార్య వ్యవసాయ పదంతి"

అనగా కార్య వ్యవసాయములు మూడుగా వర్గీకరింపబడినవి. ఈ మూడూ మూడు ముఖ్యాలే! ముఖ్యంగా యీవాడు అతరాలా ఆలోచించుకొనవలసినవి, చేతకాని పాటిని చయుటకు కాంక్షూ ధనమూ శక్తిసామర్థ్యములూ వ్యయ పరచుచుండుటయూ చేతనయినకాటిని తగినకాలానికి మౌఢ్యతా మంకుపట్టూ మొదలగునానిలిమితో, చేయక పదలు టయూ చేయతగినవి. చేతనయినవి అయిన కానిని సకాలంలో నిరత్యంచేసి కాలాంతరంలో ముంచుకొచ్చినపుడు చేయుటకు యత్నించుట అవేవి కార్య వ్యవసాయములు. ఇవి అతరాలా తప్పకుండ తగినవి.

దేశ వ్యవసాయములు

"అతివృష్టిః అనావృష్టిః మూషికాః
శలభాః శుకాః
ఆసన్నాశ్చ రాజ్ఞః దండస్య పరచక్రాణి
తస్కరాః"

అనగా అతివర్షములవలన భూమి యేటలోకాకై పాడిపశువులకు నిలువనీడ లేకపోవుట, వర్షములు లేక జనములు కలుగుట, పిండిపదార్థంటి అను

సైనిక ఉపసంహరణకు పాకిస్తాన్ పథకం

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 20 ఎ.ఎఫ్.పి

భారత-పాకిస్తాన్ సైనిక దళాల ఉపసంహరణ అనుకు శేయటానికి ఉభయ సంయుక్త సైనిక ప్రతినిధి వర్గాల ఏర్పాటుకు పాకిస్తాన్ సమ్మతిస్తోందని నిన్న ఇక్కడ విడుదల చేసిన ఒక పాకిస్తాన్ ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉభయదేశాల సైనిక ప్రతినిధి వర్గాలు నిర్ణయించే పథకం ప్రకారం సైనిక ఉపసంహరణ జరగటానికి పాకిస్తాన్ కు అభ్యంతరంలేదు ఈ ప్రతినిధివర్గాలు ఎక్కడో ఐక్యరాజ్య సమితి కేంద్రకార్యాలయంలో కాకుండా యుద్ధ విరమణ రంగాలలోను సమావేశం అవుతాయి.

యుద్ధ విరమణ ఉల్లంఘనలు జరుగకుండా చూస్తూ సైనిక ఉపసంహరణ అనుకు చేస్తూ రాజకీయంగా కాశ్మీర్ విషయంకూడా ఐక్యరాజ్య సమితి పరిష్కరించాలని పాకిస్తాన్ తన ప్రకటనలో నొక్కి చెప్పింది.

బీహారులో దానంగా లభించిన 19 గ్రామాలకు ఆర్థిక సహాయం

హైదరాబాద్ అక్టోబరు 20

1957 - 59 సంవత్సరాలలో బీహారులో దానంగా లభించిన గ్రామాలలో 19 గ్రామాలను ఎన్నుకొని, అక్కడి ప్రజలకు బీహారు ప్రభుత్వం ద్వారా ఎద్దు, విత్తనాలు వ్యవసాయ పరికరాలు, మరమ్మతులు మొదలగు వాటి నిమిత్తం సంవత్సరాల గడువులో వడీలేకుండా తిరిగి చెల్లించే పద్ధతిన అప్పు రూపంలోను, సహాయ రూపంలోనే ఒక రూపాయలు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

అలహాబాద్‌కు ప్రధాని శాస్త్రి రాక

అలహాబాద్, అక్టోబర్ 20 (పి.టి.ఐ)

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఉదయం ఇక్కడికి వచ్చారు.

అలహాబాద్ ప్రధాని శాస్త్రి పర్యటనలో శ్రీ శాస్త్రికి అలహాబాద్ ప్రజలు ఘన స్వాగతం ఇచ్చారు.

ఆయన ఇక్కడ రెండు రోజులు ఉంటారు

ముఖ్యమంత్రికి నెలూరు కిసాన్ నాయకుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 20

1973-74 సంవత్సరం వరకు రైతులు సిశాయ్ సమాచారాలు అసత్యం చేసి పన్నులు మరింతగా పెంచకుండా చూడాలని నెలూరు జిల్లా కిసాన్ నాయకులు, కమ్యూనిస్టు నాయకులు ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం ద్వారా విజ్ఞప్తి చేసారు.

రోడ్డు ప్రక్క ప్రాంతాలలోనూ పోరంబోకు భూములలోనూ నివ్వడం చేసినందుకుగాను విధించిన జరిమానాలను రద్దు చేయించాలనికూడా ప్రముఖులు విజ్ఞప్తి చేసారు.

జాంధవంగా అనుమతి పిమ్మటనక పోవడం వంటి అల్పమైన నేరాలకు ఆధారంగా చేసుకొని జరిమానాలు విధించడం తగదని కిసాన్ నాయకులు కోరారు.

అల్జీర్స్ సభ వాయిదా వేయాలనిచైనా పట్టుదల

అల్జీర్స్ అక్టోబర్ 20 (రాయిటర్)

నిన్న రాత్రి ఇక్కడ జరిగిన స్థాయి సంఘ సమావేశ పద్ధతులకు ఆఫ్రో-ఆసియా దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని వాయిదా వేయవలసినదిగా కోరుతూ చైనా ఒక తీర్మానం ముసాయిదాను సమర్పించిందని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి.

చైనాఅభ్యర్థనను నేడు పరిశీలిస్తారు. ఇప్పటికి తెలిసినంతలో, శిఖరాగ్ర సమావేశం కావలెనని పట్టువట్టే దేశాలు అల్జీరియా, ఇండియా, ఇండోనేషియా ఇథియోపియా, ఘనా, సమావేశాన్ని వాయిదా వేయించాలని కోరేవారు చైనా, పాకిస్తాన్. కాంగోడియా టాంజానియా, యుగోస్లేవియా అరబ్ రిపబ్లిక్, మొరాకో దేశాలు సమావేశానికి సముఖంగానే ఉన్నాయని తెలుస్తోంది. ఇరాన్, గినియా దేశాలకు పరాటి అభిప్రాయములేదు. పలానా జాంబియా దేశాల వైఖరి తెలియటం లేదు.

నేడు జరిగే సమావేశంలో అల్జీర్స్ సభ వాయిదా పడుతుందా, లేదా, అనే విషయంపై నిర్ణయం తీసుకొంటారు.

పంజాబ్ సరిహద్దు ప్రాంత ప్రజలకు ఆయుధాలు

చండీగడ్, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

సరిహద్దులలోని ప్రజలకు ఆయుధ ధారణకు పదిరోజులలోగా సైపెన్సులు జారీ చేయవలసినదిగా జిల్లా అధికారులకు పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

శ్రీనగర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

శ్రీనగర్, అక్టోబర్ 20 (పి టి ఐ)

ఈ నెల 15వ తేదీనుండి శ్రీనగర్ లో విధించిన కర్ఫ్యూ కాలపరిమితిని మరి పక్షం రోజులపాటు పొడిగించారు

రాత్రి 9 గంటల 30 నిముషాల నుండి ఉదయం 5 గంటల 30 నిముషాల వరకూ ఈ కర్ఫ్యూ అమలులో ఉంటుంది.

తూర్పుపాకిస్తాన్‌కు స్వయం నిర్ణయాధికారానికై విప్లవ మండలి అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

తూర్పుపాకిస్తాన్‌లో పశ్చాటు తెచ్చిన విప్లవ మండలిలో అన్ని వర్గాలకు చెందినవారు ఉన్నారని అక్కడినుండి వేసిన వార్తలవల్ల తెలుస్తున్నది

అయూబ్ ప్రభుత్వాన్ని కూలదోయడం ఒక్కటే తమ లక్ష్యమని మిత సంబంధమైన నివాదాలు పట్ట తమకు విశ్వాసం లేదని విప్లవ మండలివారు పేర్కొనటం చెప్పబడింది.

తూర్పుపాకిస్తాన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలని విప్లవ మండలి కోరినది. కాశ్మీర్ లో సైనికపైట్ జరుపుటపరంగా లేదని ఐతే తూర్పు పాకిస్తాన్‌లో తప్పక సైనికపైట్ జరపాలని కూడా విప్లవ మండలి కోరినది.

ఈ విప్లవ మండలి ఉద్యమాన్ని అణచివేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం గట్టి చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

వర్తకులు తీసుకున్నట్లు తెలుస్తోంది రాష్ట్రం అంతటా శాంతిపరిపాలనా పాడుకున్నారి తూర్పు పాకిస్తాన్‌లోని వివిధ కీలక ప్రాంతాలలోను సైనికులను సమీకరించారు పరిపూర్ జిల్లాలోని రాజ్ బారి మదరిపూర్ గోపాల్ గంజ్ లలో భారీస్థావర అరెస్టులు జరుగుతున్నాయి.

పాకిస్తాన్‌కు ఇరాన్ సానుభూతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (పి టి. ఐ)

పాకిస్తాన్‌కు సైనికసహాయం అందజేసే కార్యక్రమంలో భాగంగా గత మూడు వారాలలో పాకిస్తాన్‌కు 75 వేలటన్నులతరమును ఇరాన్ రవాణా చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

డాంబికాలకు పోయి వచ్చారని "వట్టిమాటలే"అని తేలిపోయింది.
మా ఘనతను అందరూ మన్నిస్తున్నారు.
వేలాదిమంది వచ్చి చూస్తున్నారు....ప్రతి ఆటకు ఇంకా 16,000 మంది వేచివున్నారు

గ్రేట్ ఓరియంటల్ సర్కస్
గోషామహల్, హైదరాబాద్
రోజు 2 ఆటలు : 6-15, 9-30
శని, ఆదివారాలలోను, దీపావళి శలవురోజులలోను 8 గంటలకు మ్యాట్నీలు గలవు



ఓరియంటల్‌లో వున్న ప్రత్యేకతలు :
కటక్ టికెట్‌లో ఊయలపీట్లు-జాపాటంగా కూర్చున్నగాల పీట్లు-16 పులులు పిరామిడ్‌పై పీట్లు-అత్యంత ఎత్తుమీద ఉయ్యాల లూగుతూ జ్యాలెన్సింగ్ ఇరాన్ బాండో బస్సువెత్తే ప్రదర్శన
రేట్లు మామూలే
సర్కస్ కూపన్ చూపించి విద్యార్థులకు ఆదివారాలతో తప్ప మిగిలిన రోజులలో కన్సెషను రేట్లు
గ్యాలరీకి తప్ప అన్ని తరగతులకు అడ్వాన్స్ బుకింగు గలదు.
సమయాలు ఉదయం 8 నుంచి 11-30 గంటల వరకు
ఫోన్ : 46105



సినిమా డైరీ

తెలుగు

పవన్	- మనుషులు-మమతలు
కనుపాప	- మనుషులు-మమతలు
ప్రకాశ్	- విశాలిమమ్మ
స్వర్గసీమ	- పి. బి. డి
పాగల్	- పి. బి. డి
కమల్	- జ్వాలాద్వీప రహస్యం
కాశేశ్వర్	- జ్వాలాద్వీప రహస్యం
అందాలి	- నీలుబామా
అశోక్	- నీలుబామా
రవాశ్ మహాల్	- కీలుగుర్రం
అమర్	- అంతస్తులు

హిందీ

పసంద్	- పక్
అనంతా	- పక్
విజిట్	- మేరేపనమ్
పవరంగ్	- లిడర్
మిస్సమ్మా	- లేదాగ్
కాయల్	- లేదాగ్
ప్రకాశ్	- చోర్ దర్వాజా
మనోహర్	- శశాన్ రాముడు
అంగార్	- హమారాఘర్
దిల్దార్	- హమారాఘర్

ఇంగ్లీషు

ఫ్లాజా	- ఎమ్ లో యువర్ హార్ట్
డిస్కోలాండ్	- నైట్ మేర్
ఎంపిరి	- ది లోన్ రేంజర్
అమరూడ్	- నైట్ ఆఫ్ ది వర్ల్డ్
టిబోలి	- హాస్కిస్సింగ్ విత్ ఎడ్
లైట్ హౌస్	- హాంటెడ్
హౌస్	- పారిస్ లాంపిన్

Printed by K. K. Pattabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. K. Nandagopal, M.B.E. Editor: Gora Sastry.